

డివైడర్లపై పిచ్చిమొక్కల తొలగింపు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు డివైడర్ ఇరువైపులా పురపాలక సిబ్బంది ఆదివారం కలుపుమొక్కలను తొలగించారు. మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, మూడో వార్డు కౌన్సిలర్ బేతిరాములు, శానిటేషన్ సూపర్వైజర్ వెలగల శివ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

శాఖాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-కోదాడరూరల్

శాకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మాంసాహారం వద్దు శాకాహారం ముద్దు అంటూ శ్రీ మహాలక్ష్మి పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో శాకాహార ర్యాలీ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిరమిడ్ ధ్యానులు, శాఖాహారులు పట్టణంలో శాకాహారం వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ మాంసాహారం వల్ల కలిగే నష్టాలను తెలుపుతూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ కరపత్రాలను పంచారు. జీవ హింస వద్దు శాకాహారం ముద్దు అన్నారు. ధ్యానంతోనే మనసుకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమహాలక్ష్మి పిరమిడ్ ధ్యాన కేంద్రం అధ్యక్షులు కాటేపల్లి నరసింహారావు, న్యాయ సలహాదారులు బండారు రమేష్ బాబు, సెక్రటరీ చంద్రకాంత్, జాయింట్ సెక్రటరీ పీ.సత్యనారాయణరెడ్డి, కోశాధికారి పైడిమర్రి శ్రీనివాసరావు, సభ్యులు జూపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



అరుణ అసఫ్ అలీ జీవితం దేశ ప్రజలకు ఆదర్శనీయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల పాఠశాలలో ఆదివారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు ఎండీ.ఖలేద్ అహ్మద్ ఆధ్వర్యంలో అరుణ అసఫ్ అలీ 114 జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ.ఖలేద్ అహ్మద్ మాట్లాడుతూ అరుణ్ ఆసఫ్ అలీ ప్రముఖ స్వాతంత్ర వివరాలు పద్మభూషణ్ భారతరత్న అవార్డు గ్రహీత ఆమె జీవితం దేశానికి ఆదర్శమని సేవలను కొనియాడారు. మజీద్ కమిటీ మాజీ చైర్మెన్ మన్సూర్ అలీ మాట్లాడుతూ అరుణ అసకాల జీవితం ఆదర్శనీయమన్నారు. నేటి నాయకులు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలని పేర్కొన్నారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ రెహానా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు, అరుణ ఆసఫలి జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పాష రిజ్వాన్, యూనిస్ మౌలానా, రహీం ఉపాధ్యాయులు కళ్యాణి, హరిణి తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. ఆదివారం మున్సిపల్‌పరిధిలోని లక్కారంలోని ఈద్గాలో హరితహారం 2023లో భాగంగా ఆయన మొక్కలు నాటి నీరుపోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంచడం వల్ల మానవాళికి ఆక్సిజన్ లభిస్తుందన్నారు. మొక్కల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, ఎమ్‌డి.బాబాషరీఫ్, షాదీఖాన చైర్మెన్ ఎమ్‌డి.ఖలీల్, నాయకులు దండ అరుణ్‌కుమార్, ఎమ్‌డి.ముషీర్, జమీర్, చోటేబాబా, ఖదీర్, ఖయ్యుమ్, ఆలం, ఇబ్రహీమ్, ఘోరేమియా, మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, జవాన్లు బోదుల నర్సింహా, అంజయ్య సిబ్బంది పాల్గొన్నారు.



నాయకుడిగా కాదు...సేవకుడిగా పని చేస్తా

నవతెలంగాణ-బొమ్మలరామారం

నాయకుడిగా కాదు.. నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా ఉంటానని కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని ఫకీర్‌గూడెం గ్రామంలో బీఆర్ఎస్ నుండి ఉపసర్పంచ్ బొబ్బల అంజిరెడ్డి, వార్డు సభ్యులు పల్లపు సుజాత దేవేందర్, జోగు లక్ష్మీ హరినాథ్, శివరాత్రి లక్ష్మమ్మ మల్లయ్య, పైళ్ల గోపాల్‌రెడ్డి, బీఎస్ ఆర్ యువసేన యువకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్‌లోకి ప్రజలు చేరుతున్నారన్నారు. ఆలేరు నియోజకవర్గం నుండి మార్పు మొదలైందన్నారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి నిర్లక్ష్యానికి నిదర్శనమే బొమ్మలరామారం మండలంలోని రోడ్లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌మండల అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, నాయకులు జంగారెడ్డి, బండ వెంకటేశం, మేడబోయిన మల్లేశం, జగ్గర్ల వెంకటేష్, తాల్ల మహేష్, బొబ్బల నర్సిరెడ్డి, జగ్గర్ల మునిందర్, కొలిపాక మురళి, పల్లపు రవి తదతరులు పాల్గొన్నారు.



సీఐటియు జిల్లా రాజకీయ శిక్షణాతరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బీబీనగర్

ఈనెల 18, 19వ తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే సీఐటీయూ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కొండమడుగు పారిశ్రామిక ప్రాంతంలోని స్టెర్లింగ్ స్టోనేక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వద్ద కార్మికులతో కలిసి జిల్లా క్లాసుల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర దరలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ధరలు నియంత్రించాల్సిన ప్రభుత్వాలు ప్రజలను విస్మరించి కార్పొరేట్ అధిపతులో సేవలో మునిగిపోయాయని విమర్శించారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుండి పోరాడి కార్మికవర్గం, ప్రజలు సాధించుకున్న 29 చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుచేసి కార్మికులకు నష్టం చేసే విధంగా లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. తరగతుల్లో 'ప్రభుత్వ విధానాలు కార్మికులపై ప్రభావం-కార్మిక చట్టాల అమలు కోసం చేయాల్సిన పోరాటంపైశిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, స్టెర్లింగ్ స్టోనెక్స్ ప్రసిడెంట్ పలుగుల మనిశ్వర్‌రెడ్డి, నాయకులు పంజల అంజయ్య, బాలబోయిన లక్ష్మణ్, పీఎస్.మాలిక్, పెంటబోయిన బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సీజన్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి

- సూర్యాపేట అగ్రికల్చర్ జేడీఏ-రామారావునాయక్

నవతెలంగాణ-సూర్యాపేట

వ్యవసాయ సీజన్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఈసారి ప్రత్యేకంగా వరి సేద్యంకు సంబంధించి విత్తనాలు వెదజల్లే పద్ధతిన వరిసాగు చేయడంకోసం నిర్ణయించాం. దీనివల్ల రైతులకు పనిభారం తగ్గడమే కాకుండా పెట్టుబడి కూడా తగ్గుతుంది. ఇందుకు సంబంధించి ఆయా మండలాల్లో రైతులకు అవగాహన కల్పిస్తాం.

జిల్లాలో జీలుగ విత్తనాల పంపిణీ చేశారా?

జిల్లాలో జీలుగ విత్తనాలు సబ్సిడీ ద్వారా పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టాం. రైతులకు విత్తనాలు అందిస్తాం. జీలుగ విత్తనాలు విత్తుకోదలచిన రైతు సోదరులు సంబంధిత మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణఅధికారిని సంప్రదించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సబ్సిడీ పై జీలుగ విత్తనాలు పొందవచ్చు.

కొత్తగా రైతు బంధు కోసం ఎలా దరఖాస్తు చేయాలి?

ప్రస్తుత వానాకాలం 2023-24 సీజన్ కు సంబంధించి రైతులకు రైతుబంధు సాయం అందిస్తాం. జిల్లాలో రైతుబంధు పథకం ద్వారా 2,89,172 మంది రైతులకు రూ. 317.28 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. జిల్లాలో కొత్తగా పాస్ పుస్తకాలు తేదీ: 18 జూన్ 2023 వరకు వచ్చిన రైతులు అలాగే ఆన్లైన్ ధరణిలో డీఎస్ అయిన వారు, ఒక్కసారి కూడా రైతుబంధుకు ధరఖాస్తు చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే వెంటనే వానాకాలం రైతుబంధు పథకానికి సంబంధించిన వివరాలను సంబంధిత ఏఈఓలకు దరఖాస్తు చేసుకోవాలి. రైతుబంధులో ఏమైనా సమస్యలు ఉంటే మండల వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించాలి. అదేవిధంగా ఇంతకు ముందు రైతుబంధు వచ్చి ఉన్న రైతులు మళ్ళీ దరఖాస్తు ఇవ్వనవసరం లేదు. అలాగే కొత్తగా అందిన పాస్ పుస్తకాలకు కావాల్సిన డాక్యుమెంట్స్

1. దరఖాస్తు ఫారం, 2. పట్టదారు పాస్ బుక్ జిరాక్స్, 3. ఆధార్ కార్డ్ జిరాక్స్, 4. పాజిరాక్స్ (సేవింగ్ అకౌంట్ నెంబర్). తప్పక ఉండాలి.

సేంద్రియ విధానంతో పంటలు వేస్తున్నారా?

జిల్లాలో రైతులు సంప్రదాయేతర పద్ధతుల్లో వ్యవసాయ భూమిలో సాగు చేస్తున్న ఖర్జూర, ఎన్‌బీకే, సీతాఫలం, పందిరి కూరగాయల సాగు, నాటు కోళ్ళ పెంపకంతో వ్యాపారవేత్తలా ఆలోచిస్తూ ఇతరుల కంటే భిన్నంగా తక్కువనీటితో ఎక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంటలు సాగు చేస్తున్నారు. సమగ్ర వ్యవసాయపద్ధతుల్లో సేంద్రీయ విధానంతో చేస్తున్న ప్రయత్నం అత్యంత ప్రశంసనీయం.

లాభదాయక పంట సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారా?.

జిల్లాలో గల రైతులతో రైతు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి రైతులకు లాభదాయక పంటల వైపు మొగ్గు చూపేల ప్రత్యేక తర్ఫీదు ఇవ్వనున్నాం. జిల్లాలో ఉద్యాన, ఆయిల్‌ఫామ్ మరింత సాగులో వచ్చేలా ప్రత్యేక కృషి చేస్తాం. అలాగే యువ రైతులను ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు సూచించాం. సదస్సులో అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమం చేపడుతాం.

వానకాలం పంట ప్రణాళిక సిద్ధం చేశారా?

గతేడాది జిల్లాలో సాగైన పంటల ఆధారంగానే ఈసారి పంటల ప్రణాళిక సిద్ధం చేశాం. పంటలకు అనుగుణంగా ఎరువుల డిమాండ్‌ను సైతం లెక్కిస్తున్నాం. సాగుకు ముందు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకొని పంటలు వేయాలి. జిల్లాలో 5.65లక్షల ఎకరాల్లో పంటల విస్తీర్ణం



ఉంది. ఇందులో వరి, పత్తి సాగవనున్నట్లు అంచనా వేశా%శీ%. జిల్లాలో కూడా వరిపైనే అధికంగా దృష్టిసారిస్తుండగా రెండో స్థానంలో పత్తి ఉంది. నీటి వనరులు పెరగడంవల్లే వరి అధికంగా సాగవుతుందని అంచనా వేస్తున్నాం.

ఎరువులు, విత్తనాలు అందించేందుకు ఏర్పాట్లు చేశారా?

సూర్యాపేటలో వరి వానకాలం సాగుకు వ్యవసాయ శాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. ఏ పంటలు ఎన్ని ఎకరాల్లో సాగు కానుంది. ఎన్ని విత్తనాలు, ఎరువులు అవసరం పడుతాయో అంచనా వేసింది. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపి రైతులకు ఇబ్బందులు లేకుండా అవసరాలు తీర్చనుంది. ఈ వానకాలంలో జిల్లాలో 6,27,539 ఎకరాలు పంట సాగు చేయనున్నట్లు ప్రణాళిక సిద్ధం చేశాం. జూలై మాసం వరకు 26,922 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటివరకు 31,323 సరఫరా అవ్వగా 2,796 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేయగా ప్రస్తుతం 28,527 మెట్రిక్ టన్నుల అందుబాటులో ఉన్నాయని అలాగే ఇతర ఎరువులు డిఏపి కాంప్లెక్స్ ఎంఓపి ఎస్ఎస్పీలు జిల్లాలో అందులో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

వానాకాలం సీజన్‌కు కావాల్సిన సరిపడా ఎరువులు విడతల వారీగా సీఅండ్ డీఏ ప్లాన్ ద్వారా జిల్లాకు సరఫరా చేయడం జరుగుతుంది. జిల్లాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నట్లుగా తెలిపారు.

ఆరుతడి పంటలపై ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు?

ఆరుతడి పంటల సాగుకు రైతులు ముందుకురావాలి. ప్రస్తుతం నీళ్ల అధికంగా ఉండడంతో రైతులు ఎక్కువగా వరి సాగుకు మొగ్గు చూపుతున్నారు. కానీ ఆరుతడి పంటలకు సైతం మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. రైతులు ఆరుతడి పంటలు వేసేందుకు ముందుకు రావాలి.

వరిసాగుపై నియంత్రణ ఉందా?

ఈసారి వరి సేద్యంపై నియంత్రణ ఎత్తివేత జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం సాగుపై దృష్టిసారించింది. గతేడాది వరి సాగుపై దొడ్డురకం, లేదంటే సన్నరకం వేయాలన్న మెలిక పెట్టగా ఈ సారి ఆ ఆంక్షల జోలికి వెళ్లడంలేదు. దీంతో రైతులు తమకు తోచిన వరి విత్తనాలు ఎన్నుకుని సాగు చేసేందుకు అవకాశాలు ఏర్పడ్డాయి.

రైతు ఋణమాఫీ పథకం అమలు చేస్తున్నారా?

ఈపథకంలో భాగంగా జిల్లాలోని 1,75,492 మంది రైతులకు రూ.లు 1,032 కోట్లు రుణమాఫీ చేయడమైనది.

రైతుబీమా పథకం ఎంతమందికి వర్తించింది?

ఇప్పటివరకు 3,314 మందికి రూ.లు 165.70 కోట్ల నగదును రైతులకు చెందిననామినీ ఖాతాలో జమ చేయడం జరిగింది.

సత్తన్న అంటే నేనున్నానంటూ...

- ప్రజల తలలో నాలుకల మెలిగిన సత్తన్న
- ఆయన సేవలే రెండుసార్లు ప్రజాప్రతినిధిగా
- అంతిమయాత్రలో పాల్గొన్న ముదిరెడ్డి, తుమ్మల

నవతెలంగాణ-నకిరేకల్

సత్తన్న అంటే నేనున్నానంటూ వచ్చి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగి పరిష్కారం అయ్యేంతవరకు పట్టు వదలని విక్రమార్కుడిలా కృషి చేసిన సత్తన్న ఇక లేడన్న వార్తను చందుపట్ల గ్రామ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రజా ప్రతినిధిగా ఉన్న లేకపోయినా ప్రజలలో తలలో నాలుకల మెలుగుతూ ఏ సమస్య ఉన్నా వస్తున్నానంటూ తిరిగే సత్తన్న కానరాని లోకాలకు వెళ్లిపోయాడన్న వార్త చందుపట్ల గ్రామ ప్రజల్లో విషాదం నెలకొన్నది. ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి వరకు ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించి పరిష్కారం కోసం కృషి చేసిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పుట్ట సత్తయ్య శనివారం హఠాన్మరణం చెందారు. పుట్ట సత్తయ్య 1996లో చందుపట్ల గ్రామ సర్పంచిగా 2001లో చందుపట్ల గ్రామ ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. ప్రజా ప్రతినిధిగా ప్రతి పనిని అవినీతికి తావు లేకుండా ప్రజలకు అండగా ఉంటూ పరిష్కారం కోసం కృషి చేసేవారు. ప్రజలకు వచ్చిన సమస్యను పరిష్కారం కాకపోతే ఉన్నత స్థాయి అధికారులను, విలేకరులను సంప్రదించి వారితో చర్చించి సమస్య పరిష్కారం కోసం పట్టుబట్టి సాధించేవాడు. సత్తయ్య చందుపట్ల గ్రామానికి చెందిన వాడైనా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం నకిరేకల్ పట్టణంలోనే తిరిగేవాడు. కాలినడకన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను కలుస్తూ ప్రజల సమస్యలను వారి దృష్టికి



తీసుకురావడంతో పాటు పరిష్కారం కోసం కృషి చేసేవాడు.



నకిరేకల్ నుండి చందుపట్ల వరకు అంతిమయాత్ర

పుట్ట సత్తయ్య హఠాన్మరణం పలువురిని కలచివేసింది ఆయన అంతిమయాత్ర పట్టణంలోని నర్ర రాఘవరెడ్డి భవనం నుండి కోలాటాలు, డప్పు చప్పుల మధ్య అంతిమయాత్ర కొనసాగింది. ఈ అంతిమయాత్రలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల తదితరులు పాల్గొని సత్తన్న సీపీఐ(ఎం)కి చేసిన సేవలను కొనియాడారు. ముందుగా ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పుట్ట సత్తయ్య గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు మండల వ్యాప్తంగా సీపీఐ(ఎం) బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేశాడని పేర్కొన్నారు. తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండాను పట్టుకొని జీవనం సాగించాడని పేర్కొన్నారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా రెండుసార్లు పనిచేసిన తనకంటూ ఏమి సంపాదించుకొని నిస్వార్ధ సేవకుడు సత్తన్న అని పేర్కొన్నారు. పార్టీ మండల కమిటీ సభ్యుడుగా పార్టీ పటిష్టత కోసం కృషి చేశాడని ఆయన సేవలను కొనియాడారు. ఈ అంతిమయాత్రలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, ఐలూ రాష్ట్ర కార్యదర్శి అనంతుల శంకరయ్య, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, కేతేపల్లి కార్యదర్శి లూర్దు మారయ్య, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య, పుట్ట ముత్తి రాములు, బొడ్డుపల్లి లక్ష్మీ నరసయ్య, మారయ్య మహిళా సంఘం నాయకురాలు బహు రోజు ఇందిరా, చనబోయిన నాగమణి, ఏర్పుల తాజేశ్వర్, ఒంటిపాక కృష్ణ, పన్నాల శశికళ, మర్రి బక్కయ్య, జిల్లా ఉపేందర్, చందుపట్ల గ్రామ శాఖ కార్యదర్శి షాబాద్ బిక్షంరెడ్డి పాల్గొన్నారు.

జిల్లా ఏర్పాటు ఉద్యమానికి రాజకీయ పార్టీలు మద్దతివ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ మిర్యాలగూడ జిల్లా సాధన సమితి అధ్వర్యంలో చేపడుతున్న జిల్లా సాధన ఉద్యమానికి అన్ని రాజకీయపార్టీలు మద్దతు తెలపాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ డివిజన్ సంఘం గౌరవ అధ్యక్షులు గోపయ్య, చేగొండి మురళీ యాదవ్, దశరథ్ నాయక్ అన్నారు. ఆదివారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జిల్లా ఏర్పాటులో మిర్యాలగూడకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అన్ని వనరులు, సౌకర్యాలు వున్నా మిర్యాలగూడను జిల్లాగా చేసే విషయంలో జరుగుతున్న జాప్యం పట్ల రాజకీయ పక్షాలు స్పందించకపోవడం సరైంది కాదన్నారు. జిల్లా ఏర్పాటు ఉద్యమానికి విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీలు జిల్లా ఏర్పాటు ఉద్యమానికి మద్దతు తెలుపుతున్నట్లు బహిరంగ ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, శేషు, మేకల రామచంద్రయ్య, ఎస్.వెంకట్‌రెడ్డి, ఏ.వెంకటరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మధుసూదన్, పీ.కృష్ణయ్య, రంగయ్య, ఏడుకొండలు, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, సురేందర్, రమేష్, సుధాకర్‌రెడ్డి,



మోడీగారూ..మణిపూర్‌పై మౌనం వీడండి

డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి

70 రోజులుగా మణిపూర్ రాష్ట్రంలో హింసాకాండ జరుగుతుంటే దేశ ప్రధాని మౌనంగా ఉండడం సిగ్గుచేటని, వెంటనే మౌనం వీడాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో అల్లర్ల నియంత్రణకై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య అల్లర్లు ఇన్నిరోజులుగా జరుగుతున్న ప్రాణ నష్టం జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తూ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు. ప్రధాని నరేంద్రమోడీ కీ చిత్తశుద్ధి ఉంటే మణిపూర్ రాష్ట్రాన్ని సందర్శించి అక్కడి అల్లర్లు ఆపాలని డిమాండ్ చేశారు. విదేశీ పర్యటనలు చేసే ప్రధానికి మణిపూర్ ని సందర్శించే సమయం లేదా అని ప్రశ్నించారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండపై ప్రధాని మోడీ స్పందించాలని శాంతి నెలకొల్పాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీకి నేటి నుండి జూలై 25 వరకు కోటి ఇమెయిల్, పోస్ట్ కార్డులు పంపే ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



దేశంలో మోడీ ప్రభుత్వం ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ప్రభుత్వరంగ సంస్థలన్ని సంతాల్లో సరుకుల్లాగా అమ్ముతూ ఉద్యోగాల కల్పన లేకపోగా ఉన్న ఉద్యోగాలను తీసేస్తూ యువతను రోడ్డున పడేస్తున్నారని మండిపడ్డారు. నరేంద్రమోడీ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు ఎస్కె బషీరుద్దీన్, శివవర్మ, గడ్డం వెంకటేష్, తిరుపతి, జగన్, జావీద్, మల్లం మహేష్, రోషినిఖాన్, రాష్ట్ర కమిటీ సభ్యులు పఠాని శ్రీను, మద్దాల ప్రభాకర్, చింతల రమేష్, బుగ్గ నవీన్, నరేష్ పటేల్, శ్రీకాంత్, నరేష్, అనిల్‌రెడ్డి, సుజాత, సంజీవ, మహేష్, కిషోర్, ఆర్షదుద్దీన్, సాగర్ ,సంజీవ పాల్గొన్నారు.

24న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చివ్వెంల

ఈనెల 24న జరగనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ మండల సర్వసభ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన సమీకృత కలెక్టరేట్ నూతన భవనం, జిల్లా పోలీస్ అధికారి కార్యాలయం, ఇంటిగ్రేడ్ మార్కెట్, ప్రభుత్వ వైద్య కళాశాల, బీఆర్ఎస్ సూర్యాపేట కార్యాలయం, మురుగునీరు శుద్ధి కేంద్రంతో పాటు మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించనున్నట్టు తెలిపారు. సూర్యాపేట జిల్లాకు కాళేశ్వరం జలాలను అందించిన సీఎం కేసీఆర్ సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చి ధన్యవాదాలు తెలపాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు మంత్రికి వినతిపత్రం అందించి తమ సమస్యను కేసీఆర్ పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ సోమాభరత్, రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్, జెడ్పీటీసీ సంజీవనాయక్, వైస్ఎంపీపీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జూలకంటి జీవన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మారినేని సుధీర్ రావు, మాజీ ఎంపిపి రౌతు నరసింహారావు, గ్రామ సర్పంచ్ జూలకంటి సుధాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నాంపల్లి : నాంపల్లి మండల కేంద్రానికి చెందిన చినపాక తారక్‌కు ఇటీవల బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ జరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి ఆదివారం తారక్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం మరణించిన వడ్డేపల్లి వెంకమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. పదిహేను రోజుల క్రితం మరణించిన వీరమల్ల చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో త్రివేణి సంగమం చైర్మెన్ ఈద శేఖర్, సింగిల్ విండో మాజీ చైర్మెన్ నక్క శేఖర్, నాంపల్లి మాజీ ఉపసర్పంచ్ ఎదుళ్ల రాములు, రవి, నాగేష్, వెంకటయ్య, మారయ్య సత్యనారాయణ, అన్నేపాక కిరణ్, పిల్లలమర్రి రంగయ్య, మదార్ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
6
సోమవారం 17 జులై 2023

ఎండీ.ముజఫర్ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన ఎండీ.ముజఫర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాజుల సుకన్య, మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్, బొబ్బలి నరసింహారెడ్డి, ఎండీ.యూసుఫ్, అంజన్ కుమార్‌యాదవ్, చాణక్య, పందిరి సతీష్ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం..

- ఎంతో మందికి స్ఫూర్తి
- అంతర్గత పంటలతో లాభాలు
- భూసార పరీక్షలు సాగుకు సహకరిస్తాయి
- నవతెలంగాణ ఇంటర్వ్యూలో మర్రిగూడ మండల వ్యవసాయశాఖ అధికారి ఆవుల స్పందన



నవతెలంగాణ-మర్రిగూడ

మన భారతదేశం పూర్తిగా వ్యవసాయ ఆధారిత దేశం 80శాతం జనాభా పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి



జీవిస్తున్నారు. ప్రస్తుత కాలంలో రైతులు వ్యవసాయాన్ని పాత పద్ధతిలో కాకుండా యాంత్రికరణ పద్ధతిలో సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి వ్యవసాయంలో ఖర్చుల తగ్గించుకొని అధిక లాభాలను గడిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయడం వలన కూలీల ఖర్చులు తగ్గి సమయం కూడా ఆదా అవుతుంది. ప్రస్తుతం యువత కూడా వ్యవసాయంపై దృష్టి సారించి కొత్త కొత్త సాంకేతిక నైపుణ్యంతో వ్యవసాయాన్ని చేస్తూ ఎంతోమందికి వ్యవసాయస్ఫూర్తిని కలిగిస్తున్నారంటూ నవతెలంగాణకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మర్రిగూడ మండల వ్యవసాయశాఖ అధికారి ఆవుల స్పందన మండలంలో సాగు పంటల వివరాలు, ప్రభుత్వ పథకాలు, రైతులకు పలు సూచనలను వివరించారు.

అంతర్గత పంటల వలన రైతుకు కలిగే లాభాలు ఏంటి?

అంతర్గత పంటల వలన రైతు ఒకే సీజన్‌లో రెండు విధాలుగా లాభాలు పొందవచ్చు.

ఉదా: పత్తి పంటతో పాటు, అంతర్గత పంటైన వేరుశనగ

రైతుల ఎలాంటి ఎరువులు వాడాలి?

రైతులు సేంద్రియ ఎరువులనే వాడాలి. సరైన పద్ధతిలో సేంద్రియ ఎరువులను వాడటం మూలంగా అధిక లాభాలు పొందవచ్చు. రసాయన ఎరువులను వాడటం వలన ప్రస్తుతానికి అధిక లాభాలు గడిచిన భవిష్యత్తులో భూమి నిస్సత్తువ అవుతుంది. భూసారం కూడా తగ్గిపోతుంది.

భూసార పరీక్షల వలన రైతుకు కలిగే లాభాలేంటి?

భూసార పరీక్షల వలన రైతుకు భూమి సామర్థ్యం తెలుస్తుంది. తద్వారా ఆ భూమి ఎలాంటి పంటకు అనుకూలంగా ఉంటుందో తెలిసి అలాంటి పంటలను సాగు చేయడానికి తోడ్పడుతుంది.

రైతులు అధిక లాభాలు పొందాలంటే ఎలాంటి పంటలు సాగు చేయాలి?

రైతులు తమకున్న భూమిలో ఒకే రకమైన పంటలు సాగు చేయకుండా నాలుగైదు రకాల పంటలను సాగు చేయడం మూలంగా ఒక పంటలో నష్టం వచ్చిన, మరో పంటతో లాభాలను పొందవచ్చు.

కలుపు నివారణ మందులు వాడటం మూలంగా పంట దిగుబడి శాతం తగ్గుతుందా?

కలుపు నివారణ మందులు వాడటం మూలంగా దిగుబడి శాతం తగ్గదు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ



అధికారుల సలహాలు సూచనలతో మందులు వాడటం మూలంగా పంటకు ఎలాంటి నష్టం వాటిల్లదు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చే సబ్సిడీలు ఏంటి?

ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ మీద 90శాతం ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీ ఇస్తున్నాయి. అదేవిధంగా పచ్చి రొట్టె ఎరువులను సబ్సిడీపై అందిస్తున్నాయి.

తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయడం ఎలా?

తక్కువ నీరు ఉన్నచోట పంట సాగు చేయాలంటే రైతులు డ్రిప్ ఇరిగేషన్ ఉపయోగించుకోవాలి.

యువ రైతులకు మీరు ఇచ్చే సలహాలు సూచనలు ఏంటి?

యువ రైతులు వ్యవసాయాన్ని పాత పద్ధతిలో కాకుండా సాంకేతిక నైపుణ్యంతో యాంత్రికరణ పద్ధతిలో వ్యవసాయం చేయాలి. తద్వారా కూలీల ఖర్చులు తగ్గి సమయం కూడా ఆదా అవుతుంది. ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు సలహాలు, సూచనలు పాటించటం మూలంగా అధిక లాభాలు పొందవచ్చు.



విద్యతోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యాతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఈ నెల 30 న నల్లగొండలో నిర్వహించనున్న విద్యా మహోత్సవం 2023 గోడపత్రికను ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ప్రభుత్వం విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో కృషిచేస్తుందని తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని, అందులో భాగంగా నల్లగొండ నియోజకవర్గంలోని మూడు మండలాలలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో ఉన్నత గ్రేడు సాధించి పాఠశాలలో ప్రథములుగా నిలిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారంతో సన్మానించే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. అనంతరం గాంధీ జ్ఞాన్ ప్రతిస్థాన్, గాంధీ గ్లోబల్ ఫామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యనాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యా మహోత్సవం నిర్వహణలో గాంధీ సంస్థలను భాగస్వాములు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందిడి సైదిరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సుంకరి భిక్షంగౌడ్, జాన్‌రెడ్డి, శంకరయ్యగౌడ్, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, గాంధీ సంస్థల రాష్ట్ర కన్వీనర్లు గిరిధర్‌గౌడ్, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి



చండూరు

నవతెలంగాణ-చండూరు

జీపీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని సీనియర్ జర్నలిస్టు, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల 11 రోజు సమ్మె కు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కనీస వేతనం జీఓ నెం. 60 ప్రకారం రూ.19,500 నిర్ణయించాలని సీనియర్ జర్నలిస్టు రాపోలు ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను, డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టుశివకుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ మోగదాల వెంకటేశం, తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ చండూరు అధ్యక్ష, కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకర్, మల్లయ్య, బొమ్మబోయిన పుష్పలత, బరిగేల దాసు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ 11 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు వంటి



నాంపల్లి

కాలు పై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, వెంకటయ్య, యాదగిరి స్వామి, హరికృష్ణ, లక్ష్మయ్య ,శంకర్,సైదులు, రామలింగం, ఎల్లమ్మ పార్వతమ్మ, అరుణ , సులోచన, సరిత పాన్కు, బిక్కు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి



చిట్యాలటౌన్

దైద రవీందర్ సంఘీభావం తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కందాటి రమేష్‌రెడ్డి, పాల శివ, జంపాల వెంకన్న, బొడ శ్రీను, జిట్ట స్వామి, వనిపాకల మాజీ సర్పంచు ఏళ్ల వెంకటరెడ్డి, కట్టంగూరు మల్లేష్, జలపాల నరేష్, వారితోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే సంక్షేమ ప్రభుత్వం బీఆర్ఎస్

- జెడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి
- బ్రాహ్మణవెల్లెంల గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

దేశంలోని ప్రజలు మెచ్చిన అవినీతి రహిత సంక్షేమ ప్రభుత్వం బీఆర్ఎస్ అని జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామంలో ఆదివారం రూ. 1.20 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రెయినేజీ, ఆరోగ్య ఉపకేంద్రం, చేనేత, గౌడ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో ఆయన కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ రాజకీయ పునాదులు వేసిన బ్రాహ్మణవెల్లెంల గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యం అని పేర్కొన్నారు. తను పార్టీ మారకపోతే ఇంత అభివృద్ధి జరిగేదా? అని నిత్యం పార్టీ మారానని విమర్శించే వారిని ప్రశ్నించారు. ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే అది కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమని బీఆర్ఎస్ పార్టీలో చేరానని చెప్పారు. సీఎం కేసీఆర్‌కి, బీఆర్ఎస్ ప్రభుత్వానికి మనమంతా అండగా ఉండాలని, అందరి ఆశీర్వాదంతో మళ్ళీ ఎమ్మెల్యే అయి మన గ్రామానికి, ఈ నియోజవర్గానికి మరింత సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ యానాల మాధవి అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు. పాల్గొన్నారు.

శివప్రసాద్ మృతి బాధాకరం

- ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



గుండెపోటుతో మరణించిన పానగల్ ఛాయా సోమేశ్వరాలయం ధర్మకర్త నూల శివప్రసాద్ మృతదేహాన్ని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం సందర్శించి నివాళు లర్పించారు. చిన్న వయసులోనే శివైక్యం చెందటం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, కుటుంబ సభ్యులను ఓదారుస్తూ మనోధైర్యంతో ఉండాలని తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీర పంకజ్‌యాదవ్, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్ పున్న గణేష్, సందినేని జనార్దన్‌రావు, రావుల శ్రీనివాసరెడ్డి, ముత్తినేని శ్యాంసుందర్, రొట్టెల రమేష్, కందుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేస్తాం'

నవతెలంగాణ-చండూరు



గట్టుప్పల, పుట్టపాక మధ్యలో నిర్మించ తలపెట్టిన కాంతి ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేయాలని ఫార్మా వ్యతిరేక అఖిలపక్ష పోరాట కమిటీ నిర్ణయించిందని కన్వీనర్ కర్నాటి మల్లేషం తెలిపారు. ఆదివారం గట్టుప్పలలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్లం శివశంకర్ మాట్లాడుతూ పచ్చని పల్లెల్లో కాలుష్య కారకమైన ఫార్మా కంపెనీ నిర్మాణంను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కాంతి ఫార్మా కంపెనీ అక్రమ అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మా కంపెనీలకోసం స్థలాలు కేటాయించిందని ఈ కంపెనీ కూడా అక్కడ పెట్టుకోవాలని సూచించారు. ఫార్మా కంపెనీ కాలుష్యం వల్ల చేతి వృత్తులు దెబ్బతినడంతో పాటు ప్రజలు రోగాల బారినపడుతారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఇడం కైలాసం మాట్లాడుతూ కాంతి ఫార్మా కంపెనీ తనపై చేస్తున్న అసత్య ఆరోపణలపై పరువునష్టం కేసు వేయనున్నట్లు పేర్కొన్నారు. పుట్టపాక సర్పంచ్ సామల భాస్కర్ మాట్లాడుతూ రేపటి నుంచి రిలే నిరాహారదీక్షలు ఫార్మా బాధిత అన్ని గ్రామాలలో చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,సీనియర్ జర్నలిస్టు భీమగాని మహేష్ గౌడ్, సీపీఐ(ఎం) నాయకులు చాపల మారయ్య, ఎండీ.రబ్బానీ, సీపీఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, రాపోలు సత్తయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామల యాదయ్య, భీమగాని మల్లేషం, నూర్ మహ్మద్, సుక్క కృష్ణ, రైతు బంధు అధ్యక్షుడు ఎం.సత్తయ్య, అమరేందర్, పెట్టుగాళ్ళ అంజయ్య, పాషఖాన్, కర్నాటి అబ్బయ్య, పెద్దగాని రాఘవేంద్ర, రమేష్, ఖమ్మం రాజశేఖర్, పాల్గొన్నారు.

'ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటా'



నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన జీడిమడ్ల మైసయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తాఅమిత్‌రెడ్డి ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పెద్దగా అన్ని తనై చూసుకునే మైసయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. కుటుంబ పెద్దలు కోల్పోయిన ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన దుమ్మాటి పార్వతమ్మ మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పందుల మల్లేష్, యాట రవితేజ, జిడిమడ్ల వెంకటేష్, శ్రీను, దొమ్మాటి నరసింహ, బొల్లం సైదులు, బొల్లోజు ప్రశాంత్, కర్నాటి రాజు, చేరుపల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే తండాల అభివృద్ధి

- ఎమ్మెల్యే నోముల భగత్

నవతెలంగాణ-త్రిపురారం



సీఎం కేసీఆర్ వలనే తండాల అభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం త్రిపురారం మండలం కాపువారిగూడెం, లచ్యాతండా, పల్లుతాండ, కుంకుడు చెట్టు తండా, రాగడప గ్రామాల్లో మన ఊరుకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాపువారిగూడెం, లచ్యతండాల్లో రూ.40 లక్షల వ్యయంతో నూతన గ్రామంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మిగతా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులుకు, మరికొన్ని అభివృద్ధి పనులకు శంకస్థాపన చేశారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న చిన్న తండాలను కూడా గ్రామపంచయితీలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. మన ఊరు అభివృద్ధి పనులు మనమే చేయడంతో గ్రామ పచాయతీల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రై కార్ చైర్మెన్ రాంచందర్‌నాయక్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మహిళా అ్యక్షురాలు నరేందర్, ధనలక్ష్మి, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో 'కాంగ్రెస్ జెండా' ఎగురవేస్తాం

- ఇంటింటికి కాంగ్రెస్ డిక్లరేషన్ సోనియమ్మ ఫోటోతో గోడ గడియారాల పంపిణీ
- గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేస్తాం..
- ఆత్మీయ ఐక్యవేదికలో తీర్మానం : బీఎల్ఆర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు గెలుపే లక్ష్యంగా ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని మిర్యాలగూడ నియోజకవర్గం నేత, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ నియోజక స్థాయి ఆత్మీయ ఐక్యవేదిక సమావేశం స్థానిక ఎస్వీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ స్థాయి ఆత్మీయ ఐక్య వేదిక సమావేశానికి సుమారు 2000 మంది హాజరయ్యారని, కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేంత వరకు సమిష్టిగా పనిచేస్తామని వేదిక ద్వారా తీర్మానం చేసినట్లు తెలిపారు. ఏఐసీసీ ఆదేశాల ప్రకారం సర్వేల ఆధారంగా కాంగ్రెస్ అభ్యర్థిని నిర్ణయిస్తారని, అందరూ నిర్ణయానికి కట్టుబడి కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 90 రోజుల కార్యచరణ రూపొందించా మన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఫోటోతో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో (కాంగ్రెస్ డిక్లరేషన్) కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలకు చేయబోయే సంక్షేమ పథకాలు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, రూ.రెండు లక్షల రుణమాఫీ రైతులకు చేయూత, రూ.5 లక్షల ఇందిరమ్మ ఇంటికి సహాయం, విద్యాప పెన్షన్ 4,000 సహాయం, అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం, గౌరవ పెన్షన్ రూ. 25 వేలు, మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, వికలాంగుల పెన్షన్ రూ.4,000, 18 సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లు చేయుత, సమాచారంతో కూడిన "గోడ గడియారాలను" నియోజకవర్గంలోని ప్రతి ఇంటింటికి బీఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అందజేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని తోలుతగా దామరచర్ల ఉమ్మడి మండలం నుంచి కార్యక్రమానికి శ్రీకారం చేపట్టనున్నట్లు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు, ప్రజలకు, అన్ని వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, వేములపల్లి ఎంపీపీ పుట్టల సునీత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలే శ్రీనివాస్, అర్జున్, సర్పంచ్ అంజిరెడ్డి, ఎంపీటీసీ ఇబ్రాయిల్, మున్సిపల్ కౌన్సిలర్లు, రావుల ఎల్లారెడ్డి, పాతూరి ప్రసాద్, కౌన్సిలర్ నాగలక్ష్మి, మహబూబ్ అలీ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

అనంతరెడ్డికి నివాళులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గంట శ్రీనివాస్‌రెడ్డి తండ్రి గంట అనంతరెడ్డి భౌతికయాన్ని ఆదివారం ఎమ్మెల్యే చిరమర్తి లింగయ్య సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య మాజీ ఎంపీటీసీ సభ్యులు గుండెబోయిన సైదులు, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, చిలువేరు శేఖర్, మెండే సైదులు తదితరులు ఉన్నారు.



ఆపన్న హస్తం కోసం విద్యార్థి ఎదురుచూపు

- ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థి
- కాలేజీ, హాస్టల్ ఫీజు కోసం ఎదురుచూపు

నవతెలంగాణ-పెద్దవూర

ఒక నిరుపేద కుటుంబంలో పుట్టాడు. చదువులన్నీ ప్రభుత్వ పాఠశాలలోనే పూర్తి చేశాడు. కనీసం రెండు లక్షలు పెడితేగానీ ఐఐటీ పూర్తికాదు. కాని తన కుటుంబానికి ఉన్న ఆర్థిక పరిస్థితులు మాత్రం సంకెళ్ళుగా మారాయి. తాను చదువుతానో లేదో అనే బెంగ ప్రారంభంనుండే మొదలయ్యింది. ఎవరైనా దాతలు తన చదువుకు ఆపన్న హస్తం అందిస్తారని ఎదురుచూపులు చూస్తున్నారు రమావత్ శివాజీ. పెద్దవూర మండలంలోని పొట్టేవాని తండకు చెందిన రమావత్ నాగ, సునీతలు మండల కేంద్రంలో అరటి పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి కుమారుడు శివాజీ ఇతడు జార్ఖండ్ రాష్ట్రంలో ధన్బాద్ ఐఐటీ కాలేజీలో ఎస్టీ కేటగిరిలో 196 వ ర్యాంకు సాధించడంతో సీట్ వచ్చింది. పెద్దవూర గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. ప్రభుత్వ గిరిజన గురుకులంలో చదువుకుంటూ ఐఐటీ అడ్వాన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనిపరిచారు. 1నుంచి 5వ వరకు పొట్టివాని తండా ప్రైమరీ స్కూల్, 10వ తరగతి జెడ్ పిహెచ్ఎస్ ఉన్నతపాఠశాల, ఇంటర్మీడియట్ తెలంగాణ గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. పేద గిరిజన కుటుంబం కావడంతో తల్లిదండ్రులు కాలేజీ ఫీజు, హాస్టల్ ఫీజ్, ప్రయాణ ఖర్చులకు దాతలు ఆదుకోవాలని వేడుకొంటున్నారు.

మురికి కాలువలు శుభ్రం చేసి నిరసన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మెకు మద్దతుగా బీఎస్పీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అక్కినపల్లి గ్రామంలో ఆదివారం మురికి కాలువలు శుభ్రం చేసి నిరసన తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల కన్వీనర్ ఆకవరం శ్రీనివాసు, బీఎస్పీ మండల ఉపాధ్యక్షులు బెక్కంటి గణేష్, మండల కార్యదర్శి వంగాల లక్ష్మన్, అక్కెనపల్లి గ్రామ బూత్ అధ్యక్షులుమంద పరశురామ్, బిక్షం, బీఎస్పీ అక్కనపల్లి గ్రామ అధ్యక్షులు కడారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల వేడుకలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

పైలాన్ కాలనీ పోచమ్మ ఆలయం, హిల్ కాలనీలోని ముత్యాలమ్మ ఆలయంలో ఆదివారం బోనాల పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢమాసం చివరి ఆదివారం కావడంతో సాగర్‌లోని ఇంటికి ఒక్క బోనం చొప్పున మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకవచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

మినీ గురుకుల ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-చివ్వెంల

మినీ గురుకుల ఉద్యోగుల వేతనాలు పెంచాలని రాష్ట్ర సెక్రెటరీ టి లక్ష్మి అన్నారు.ఆదివారం మండలకేంద్రాల్లోని మినీ గురుకుల (బాలికలు) ఉద్యోగులు పాఠశాల ముందు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం తెలిపారు.ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ.. 24 ఏండ్లుగా అతి తక్కువవేతనాలతో పనిచేస్తున్నామని, రెండేండ్లుగా పీఆర్సీ అమలుకోసం ప్రభుత్వం చుట్టూ తిరిగినా అమలు కాలేదన్నారు. ఈ నిరసనకు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి,మండల శాఖ మద్దతిచ్చింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.పద్మ, ప్రతిభ, ఉమ,రక్మ, శ్రీలత,సిబ్బంది రాజేశ్వరి, వీర నాగమణి,నాగమణి,బుజ్జి,సంధ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన విడం లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.ఆదివారం తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల అనుసారం సర్పంచ్ చూడి లింగారెడ్డి మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. 50 కిలోల బియ్యం అందజేశారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి రూ.5 వేలు అందజేశారు.పార్టీ గ్రామఅధ్యక్షులు తాడూరి సైదులుగౌడ్ 25 కిలోల బియ్యం అంద జేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకులు వాడపల్లివెంకన్న, పరాలగురువయ్య, వెంకటనారాయణ పాల్గొన్నారు.



మహిళలు స్వశక్తితో రాణించాలి

- లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి అధ్యక్షురాలు బీరవోలు హైమావతి

నవతెలంగాణ-సూర్యాపేట

మహిళలు స్వశక్తితో రాణించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి అధ్యక్షురాలు బీరవోలు హైమావతి, 45 వార్డ్ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.ఆదివారం స్థానిక 45 వార్డులో గండూరి జానకమ్మ వాటర్‌ప్లాంట్ దగ్గర లయన్స్ క్లబ్ స్ఫూర్తి ,కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.మహిళలు ఇంటికే పరిమితం కాకుండా రాజకీయ, సేవారంగంలో ప్రస్తుతం భాగస్వాములు కావడం హర్షణీయమని పేర్కొన్నారు.ఉపాధికల్పన కోసమే ఈ శిక్షణను ప్రారంభించామన్నారు.ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని చెప్పారు. మహిళా సాధికారత ఉండాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి రీజినల్ చైర్మెన్ గండూరి కృపాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్‌స్ఫూర్తి జోన్ చైర్మెన్ ఆదుర్తి రమేష్‌చంద్ర, లయన్స్‌క్లబ్ ఆఫ్ స్ఫూర్తి సెక్రెటరీ వెన్న కవిత, లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ఎల్సీ డాకా విజయలక్ష్మి, ఇరిగి కోటేశ్వరి, టైలరింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దూలం నగేష్, వెంకటలక్ష్మి, ఆర్పీ విజయ, పద్మ ,అండాలు, నామ వేణు, కళ్యాణ్,కుక్కడపు భిక్షం,సాలయ్య , సందీప్, తదితరులు పాల్గొన్నారు.

కేసీ గుప్తా విగ్రహ పునరుద్ధరణ

నవతెలంగాణ-సూర్యాపేట



వాసవి సేవా సంస్థ వ్యవస్థాపకుడు ,ఆర్యవైశ్య ప్రముఖుడు కేసీగుప్తా విగ్రహాన్ని ఆదివారం పట్టణంలో పునరుద్ధ రించారు.గతంలో ముఖ్య మంత్రి కేసీఆర్ చేతుల మీదుగా జరిగిన ఈ విగ్రహాన్ని రోడ్ల విస్తరణ సందర్భంగా పక్కకు పెట్టారు.రోడ్ల విస్తరణ పూర్తి కావడంతో రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా విగ్రహ పునరుద్ధరణ జరిగింది. అనంతరం మంత్రి జగదీశ్‌రెడ్డి,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఆర్యవైశ్య ప్రముఖులు కేసీగుప్తా విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

గ్రంథాలయ పునర్నిర్మాణం

నవతెలంగాణ-చిలుకూరు

దాతల సహాయ సహకారాలతో గ్రంథాలయ పునర్నిర్మాణ పనులు చేపడుతున్నామని గ్రంథాల అభివృద్ధి కమిటీ చైర్మెన్ అంబాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం గ్రంథాలయ పునర్నిర్మాణంలో భాగంగా గ్రంథాలయ సార్‌గా రిటైరైన మల్లెపంగు వెంకటేశ్వర్లు రూ.పదివేల 116 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మెన్ మాట్లాడుతూ చిలుకూరులో నిర్మిస్తున్న గ్రంథాలయం రాబోవు తరాలకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో నిర్మిస్తున్నందున ప్రతి ఒక్కరూ పుణనిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దొడ్డ సురేష్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పిల్లుట్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కారించాలని జీపీ కార్మికుల రాస్తారోకో

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రంలో జీపీ కార్మికులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయు నాయకులు ఎస్‌కే.యాకూబ్ మాట్లాడుతూ 11 రోజులుగా కార్మికుల సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కనీసలు చర్చలకు పిలవకపోవడం బాధాకరమని అన్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి తప్ప జటిలం కాకూడదని తెలిపారు. జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపగాని సత్యం, జానయ్య ఎం.వెంకటేశ్వర్లు, రమేష్, మామిడి గోపయ్య, గంగయ్య, మహేష్, లింగమ్మ పాల్గొన్నారు.

అవయవ దానంతో పునర్జన్మ

- పేటలో వనమా వెంకట్రామయ్యగుప్తా, గుండా వెంకటప్పయ్య గుప్తాల విగ్రహాల ఏర్పాటు
- సేవాంకిత సభలో మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

అవయవ దానంతో పునర్జన్మ పొందినట్టేనని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. తాను మరణిస్తూ మరొకరికి పునర్జన్మ ఇవ్వడం అంటే గొప్ప విషయమని తెలిపారు. అటువంటి అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్పందన సేవా స్వచ్ఛంద సంస్థ అవయవ శరీరదాతల సంఘం ఆధ్వర్యంలో దివంగత వనమా వెంకట్రామయ్య గుప్తా,గుండా వెంకటప్పయ్య గుప్తాల స్మారకార్థం ఏర్పాటు చేసిన సేవాంకిత సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు.



అవయవ దానం కోసం స్పందన స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.ఈ తరహాలో మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకురాగలిగితే ఎందరికో తోడ్పాటుఅందించిన వార మౌతామన్నారు.వారి సేవలకు గుర్తుగా విగ్రహాల ఏర్పాటుతో పాటు ప్రధాన కూడళ్లకు వారి పేర్లను పెట్టనున్నట్లు వెల్లడిం చారు.గుండా రమేష్, కోటయ్య పిచ్చిరెడ్డి ,ఇరిగి కొటేశ్వరి తదితరులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ సోమా భరత్‌కుమార్,మాజీ మున్సిపల్ చైర్మెన్ జుట్టుకొండ సత్యనారాయణ,బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ఉప్పలఆనంద్, బండారు రాజా, రాచర్ల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫైల్స్ ఓపెన్‌కు మేము రెడీ

- రేవంత్ కొత్త,మాజీ బాస్‌ల ఫైల్స్ ఓపెన్‌కు రేవంత్ రెడీనా
- 1995 నుండి 2004 వరకు,2004 నుండి 2014 వరకు ఫైల్స్‌పై చర్చ జరగాల్సిందే
- కాంగ్రెస్ దొరికి పోయిన దొంగ,
- ఏఐసీసీతో బుకాయింపు చర్యలు
- టీపీసీసీ అధినేత రేవంత్‌రెడ్డిపై మంత్రి జగదీశ్‌రెడ్డి ఫైర్

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యుత్ ఫైల్స్ ఓపెన్ కు ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పారదర్శకతకు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన పెట్టింది పేరు అని ఇందులో దాపరికం అంటూ ఏమి లేదన్నారు.అయితే అదే సమయంలో ఫైల్స్‌పై చర్చ జరగాలని సవాల్ విసిరిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాజీ బాస్,తాజా బాస్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు, వైఎస్ పాలనలో జరిగిన ఒప్పందాల ఫైల్స్‌పై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఆయన రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు.1995 నుండి 2004 వరకు చంద్రబాబు పాలనలో,2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ పాలనలోని ఫైల్స్‌ను కూడా బహిర్గతం చేసి చర్చకు దిగుదామని ఆయన రేవంత్‌కు ప్రతిసవాల్ విసిరారు.24 గంటల విద్యుత్ సరఫరాలో కాంగ్రెస్ దొరికి పోయిన దొంగ అని ,ఇప్పుడు ఏఐసీసీని రంగంలోకి దించి బుకాయింపు చర్యలకు దిగుతుందని ఆయన దుయ్యబట్టారు.ఒక అబద్ధాన్ని దాచడం కోసం 100 అబద్దాలు ఆడుతున్న ఘనత ఆ పార్టీకే దక్కిందని ఆయన ఎద్దేవా చేశారు. మరోమారు దొంగ డ్రామాలతో తెలంగాణా రైతాంగాన్ని మోసం చేసే కుట్రలకు కాంగ్రెస్ పార్టీ తెర లేపిందని ఆయన ఆరోపించారు.2014 కు ముందు రేవంత్ రెడ్డి కొత్త,పాత బాస్ ల కాలంలో తాగు నీరు కాదు కదా కనీసం గొంతు తడుపుకునేందుకు గుక్కెడు తాగు నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదని విరుచుకుపడ్డారు.ఏజడికో ఎందుకు కాంగ్రెస్ దుర్మార్గాలకు నాశనమైన నల్లగొండ జిల్లా దృష్టాంతం ఒక్కటి చక్కటి నిదర్శనమన్నారు.వీరి పాపపు పాలనకు పరాకష్టనే రెండున్నర లక్షల మంది ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులయ్యారని ధ్వజమెత్తారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఏనాడైనా వరుసగా రెండు పంటలకు నీరిచ్చిన చరిత్ర 2014 కు ముందు రికార్డ్ అయ్యిందా అని ఆయన కాంగ్రెస్ నేతలను నిలదీశారు.వీరి పాలనలో మొదటి పంటకు నీళ్లు ఎంత ఇచ్చారని సాగులోకి ఎంత వచ్చిందని ప్రశ్నించారు.రెండో పంటకు ఎన్నిసార్లు నీళ్లు ఇచ్చారని ధాన్యం ఉత్పత్తి ఎంత అయ్యిందన్న లెక్కలు కూడా బయట పెట్టి చర్చించాల్సిందే నన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన మీదటనే సాగర్ ఎడమ కాలువ కింద భూములకు వరుసగా 16 పంటలకు నీళ్లు ఇచ్చామని, దాని ఫలితమే ధాన్యం ఉత్పత్తిలో రికార్డ్ సాధించామన్నారు.అది ముమ్మాటికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి ఫలితమేనని కొనియాడారు. తెలంగాణా



రైతాంగాం చైతన్యవంతులని, వారి ముందు కాంగ్రెస్ జిమ్మిక్కులు చెల్లనేరవన్నారు.24 గంటల విద్యుత్‌పై ఏఐసీసీ ఆదేశాలనే టీపీసీసీ పాటిస్తుందన్నారు.దీనిపై చర్చ జరగాల్సిం దేనన్నారు.అందుకు రైతు వేదికలు, రచ్చ బండలు వేదిక అవుతాయన్నారు.ఏ రూట్ లో వచ్చినా కాంగ్రెస్ నాయకులను ఎదుర్కొనేందుకు ఇక్కడి రైతాంగం సిద్ధంగా ఉందన్నారు.మూడు గంటల కరెంట్ అన్నందుకు కాంగ్రెస్ పార్టీని నిలదీయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.అదే సమయంలో మూడు పంటలకు నీళ్ళు ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పక్షాన రైతాంగాం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.విద్యుత్ కొనుగోలుపై కాంగ్రెస్ నేతలకు ఎంత మాత్రం అవగాహన లేదని తెలిపారు.

కొనసాగుతున్న మున్సిపల్ వివాదం

- అధికార పార్టీకి తలనొప్పిగా మారిన అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్సిపల్ అవిశ్వాస తీర్మానం అధికార పార్టీకి తలనొప్పిగా మారింది. తొందర్లోనే సంసిపోతుందని భావించిన మున్సిపల్ వివాదం ముదిరి పాకాన పడింది. పట్టణ ప్రజలు ఎంతో నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లను పూర్తిస్థాయి మెజార్టీతో గెలిపించి అధికార బీఆర్ఎస్ పార్టీకి చైర్మెన్, వైస్ చైర్మెన్ పట్టం గట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. జిల్లాలో ఎక్కడలేని విధంగా అవినీతిలో కూరుకుపోయింది. మున్సిపాలిటీ పరిధిలో 28 మంది కౌన్సిలర్ ఉన్నారు. చైర్మెన్‌గా గెల్లి అర్చన రవి, వైస్ చైర్మెన్‌గా జక్కుల నాగేశ్వరరావును ఎన్నుకున్నారు. గత కొంతకాలంగా చైర్మెన్, వైస్ చైర్మెన్, కౌన్సిలర్ల మధ్య విభేదాలు అంతర్లీనంగా కొనసాగుతున్నాయి. తాను మున్సిపల్ చైర్మెన్ అయినప్పటికీ తనకు నామమాత్రం కూడా చెప్పకుండానే మున్సిపాలిటీలో కొన్ని విషయాలలో నిర్ణయాలు జరిగిపోతున్నాయని, కొన్ని సందర్భాల్లో చైర్మెన్ గెల్లి అర్చన రవి అనడం బాధాకరమైన విషయం. తనకు చైర్మెన్ పదవి అయితే ఇచ్చారుగాని పూర్తిస్థాయి నిర్ణయాధికారాన్ని ఇవ్వలేదన్నారు. జిల్లాలో ఇ క్కడ తప్ప మరి ఎక్కడ కూడా ఇటువంటి పరిస్థితి లేదన్నారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు తన పదవికి మించి పెత్తనం చేస్తున్నాడని, పరిపాలన విషయంలో, ప్రతి విషయంలో జోక్యం చేసుకుంటున్నాడని చర్చ నడుస్తుంది. ఈ విషయం కొంతమంది కౌన్సిలర్లకు, చైర్మెన్‌కు మింగుడు పడని రాయిగా వైస్ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు మారిండు. ఫలితంగా వీళ్ళ మధ్యలో ఉన్న అ సంతృప్తి కాస్త బయటపడింది. ఈనెల ఆరవ తేదీన వైస్ చైర్మెన్ నాగేశ్వరరావుపై అధికార బీఆర్ఎస్ పార్టీ



ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు 22 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చారు. కాంగ్రెస్ అధికార పార్టీ కౌన్సిలర్లు కలిసి అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన నోటీసులను జిల్లా జాయింట్ కలెక్టర్ హేమంత్ పాటిల్‌కు అందించారు. వివాదం త్వరలోనే సమసి పోతుందని భావించినప్పటికీ ఆ సమస్య రోజురోజుకు జటిలంగా మారింది. ఇరు వర్గాలు కూడా ఎవరికి వారే పట్టుదలగా ఉండటంతో సమస్యకు పరిష్కారం లభించడం లేదు. కాగా ఇటీవల హైకోర్టులో ప్రత్యర్థి కౌన్సిలర్లు స్టే రాకుండా కేసు వేసినట్లు తెలిసింది. వివాదం సద్దుమనగక పోవడంతో చివరికి ఏం జరుగుతుందో అనే ఆసక్తితో పట్టణ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళనగా చూస్తున్నారు. కౌన్సిలర్ మధ్య ఏర్పడిన ఈ వివాదం మున్సిపల్ పరిపాలనపై కూడా పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ అవినీతి కంపుతో నిండిపోయింది. అక్కడ పనిచేస్తున్న అధికారులు ఎవరికి వారే అనే తీరులో వ్యవహరిస్తున్నారు. అధికారులలో కూడా కీలక శాఖల అధికారులు ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తున్నారు. ఇన్‌చార్జిలతోటే పరిపాలన నడుస్తుంది. కోదాడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి హుజూర్‌నగర్‌కు కూడా ఇన్‌చార్జి అధికారిగా కొనసాగుతున్నారు. అప్పుడప్పుడు చుట్టూ చూపుగా వచ్చి పోతున్నారు. అదేవిధంగా గత కొంతకాలంగా మున్సిపాలిటీకి సొంత ఏఈ లేకపోవడంతో ఆ పోస్టును ఇదే మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఏడీకి అదనపు బాధ్యతలు ఇచ్చి నడిపించుకుంటున్నారు. పాలకవర్గం మధ్య కొరవడిన సయోధ్యను ఆసరాగా చేసుకుని అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కొక్క పనికి ఒక్కొక్క రేటు నిర్ణయించి వసూలు చేస్తున్నారు. పట్టణ అభివృద్ధిలో ఎంతో కీలక బాధ్యత పోషించాల్సిన మున్సిపాలిటీ ఆ బాధ్యతను నెరవేర్చలేక పోతుంది. అధికార పార్టీకి పూర్తిస్థాయి బలం ఉన్నప్పటికీ విభేదాల వల్ల పట్టణ అభివృద్ధి కుంటుపడుతుంది. మునిసిపాలిటీలో ఏ ఒక్క విషయం కూడా జవాబుదారుతనంగా నడవడం లేదు. ప్రజలు చీకొట్టుకునే స్థాయికి మున్సిపాలిటీని అధికార పార్టీ నాయకులు, కౌన్సిలర్లు తీసుకొచ్చారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అవినీతికి అడ్డాగా మున్సిపాలిటీ మారిందని పలువురు చర్చించుకుంటున్నారు. పాలకవర్గంలో వచ్చిన విభేదాలు అవినీతి అధికారుల వల్ల అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. అధికారులను ఏ విషయం ప్రశ్నించినప్పటికీ తనకు ఏమీ తెలియదని సమాధానమిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఉన్న మున్సిపాలిటీలో ఈ విధమైన విభేదాలు రావడం వచ్చే ఎన్నికల్లో దీని ప్రభావం బీఆర్ఎస్ పార్టీపై పడనుందని కొంతమంది భావిస్తున్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకొని వీరి మధ్య ఏర్పడిన భేదాభిప్రాయాలను సమస్య పోయే విధంగా చేయకపోతే ఈ మున్సిపాలిటీ మరింత అభాసుపాలవుతుందని వినికిడి. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పట్టణ మున్సిపాలిటీలో కౌన్సిలర్ల మధ్య వచ్చిన విభేదాలను పరిష్కరించి పట్టణం అని రంగాలలో అభివృద్ధి ఎలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా హుజూర్ నగర్ మండల పరిషత్ అధ్యక్షుడు గూడెపు శ్రీనివాస్‌పై కూడా అవిశ్వాస తీర్మానానికి గత కొద్ది రోజుల క్రితమే మెజారిటీ ఎంపీటీసీలు సంతకాలు చేసినప్పటికీ అది రహస్యంగా ఉందని, బయటికి పొక్కలేదనే చర్చలు వినిపిస్తున్నాయి.

పోడు భూముల పట్టాలపై అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం



నవతెలంగాణ-మఠంపల్లి

మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆఫీసులో ఆదివారం పోడుభూముల పట్టలు ఇవ్వాలని, రైతు రుణమాఫీ చేయాలని అఖిలపక్ష రౌండు టేబుల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దీరావత్ రవినాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి పైగా పోడు భూములు ఇస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన కేసీఆర్ అందరికి ఇవ్వడంలేదన్నారు. రుణమాఫీ అమలు చేయకుండా రైతులతో చెలగాటమాడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను అమలుచేయకపోతే అఖిలపక్షల ఆధ్వర్యంలో రాష్ట్ర మంతటా రాస్తారోకోలు, ధర్నాలు, ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పరపతి సంఘం వైస్ చైర్మెన్ బానోతు బాబునాయక్, తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు ఎస్.బిక్షంనాయక్, సీపీఐ(ఎం) జిల్లా సభ్యులు భూక్యా పాండునాయక్, మాలోత్ బాలునాయక్, శాఘం రెడ్డి జగన్ మోహన్‌రెడ్డి, సీపీఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ మండల నాయకులు చంద్రరావు, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షులు రవి, పీ.రాము, కే.కోటయ్యచారి, వినోద్, సాయి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్యపనుల్లో సర్పంచ్, వార్డుసభ్యులు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తొండ గ్రామంలో పారిశుధ్య కార్మికులు, గ్రామ సిబ్బంది వారం రోజుల నుండి సమ్మె చేయడంతో ప్రజాసేవ ఆగకూడదని గ్రామ సర్పంచ్ శాతవాహనరావు, వార్డుసభ్యులు చెత్తను ట్రాక్టర్‌లో తీసుకెళ్లారు.సర్పంచ్ డ్రైవింగ్ చేయగా వార్డుసభ్యులు చెత్తను ట్రాక్టర్‌లో వేశారు.

ఉపాధ్యాయ సంఘం నాయకుడి సెటిల్‌మెంట్ దందాలు

- పంతుళ్ళ పంచాయితీల రాజీల పేరుతో రాచరికాలు
- మున్సిపాలిటీలోని ఒక పాఠశాలలో కొన్నేండ్లుగా ఉద్యోగం
- ఉపాధ్యాయులకు చెందిన ఓ సంఘంలో రాష్ట్ర నాయకుడిగా చెలామణి
- పేరుకే ఉద్యోగం, మిగతా అన్ని భూ దందాలే
- పట్టించుకోక పోగా మద్దతుగా నిలుస్తున్న జిల్లా అధికారి

నవతెలంగాణ-చివ్వెంల

దేశ చరిత్ర అధ్యాయాన్ని సృష్టించే శక్తి, సామర్థ్యం కలిగి, చక్కని మేధా సంపన్నమైన భావితరాలకు పునాదికి నాందిగా ఉండే ఉపాధ్యాయుడికి సమాజంలో తల్లిదండ్రులు, దేవుడి కంటే ఎక్కువ విలువ, గౌరవం లభిస్తాయి.విద్యార్థుల మదిలో జ్ఞాన, విజ్ఞాన తూటాలను నింపాల్సిన ఓ ఉపాధ్యాయుడు ఆ ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని చేయని దందాలు లేవు.ఉపాధ్యాయులకు చెందిన ఓ సంఘంలో రాష్ట్ర నాయకుడిగా చెలామణి అవుతూ ఉపాధ్యాయులకు చెందిన ఉద్యోగ సమస్యలపై కాకుండా వారి ద్వారా వచ్చే ఆర్థిక లావాదేవీల సెటిల్మెంట్ చేసుకుంటూ ఉపాధ్యాయ వృత్తిలో రాజకీయ నాయకుడి అవతారం ఎత్తివీరంగం సృష్టిస్తున్నాడు.పేరుకే ఉద్యోగం చేస్తూ ఆయన చేయని భూ దందాలు లేవు, పంతుళ్ళ పంచాయితీని రాజీ కుదిర్చి రెండు వైపులా సొమ్ము చేసుకోవడం అతడికి వెన్నతో పెట్టిన విద్య. ఇతడి అరాచకాలపై గతంలో పలుమార్లు వివిధ మాధ్యమాలలో వార్తలు చక్కర్లు కొట్టిన విషయం విధితమే.మున్సిపాలిటీలోని ఓ పాఠశాలలో ఉద్యోగం చేస్తూ స్కూల్ సమయంలో క్లాసులు చెప్పడం వదిలేసి నిత్యం ఫోన్లు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం, దందాలు చేస్తూ ఉంటాడు. ఏంటని ప్రశ్నించిన తోటి ఉపాధ్యాయులు కొందరిపైన తన పలుకుబడిని, అహంకారాన్ని చూపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ ఉండడం ఇతని నైజం.

పట్టించుకోక పోగా అధికారులే అండగా....



ఎంతో ఉన్నతమైన వృత్తిలో కొనసాగుతూ విలువలను గాలికొదిలేసి విద్యా శాఖ పరువు, ప్రతిష్టను తీస్తున్న ఈ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవడం కాదు జిల్లా ఉన్నతాధికారులే అండగా, దండగా ఉంటున్నారనే విమర్శలు లేకపోలేదు.గత కొన్నేండ్లుగా నూతనంగా మున్సిపాలిటీలో విలీనమైన వార్డు లోని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు స్కూల్‌లో నిత్యం ఫోన్ మాట్లాడుతూ పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పే మిగతా ఉపాధ్యాయులను విధులకు భంగం కలిగిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి.

పోలీస్ స్టేషన్‌లో ఓ రాత్రి సెటిల్‌మెంట్‌లో

ఇటీవల కాలంలో కుడకుడ రెవెన్యూ శివారులో ఓ భూ పంచాయితీలో ఉపాధ్యాయ దంపతులను మరో ఉపాధ్యాయుడు తన అనుచరుడితో దాడి చేసిన విషయంలో రాత్రి పోలీస్ స్టేషన్‌లో సెటిల్‌మెంట్ చేయడానికి యత్నించడానికి స్టేషన్ లో హల్‌చల్ సృష్టించాడు ఈ ఉపాధ్యాయుడు.ఈ సెటిల్‌మెంట్‌లో రాజీకి రాకపోవడంతో దాడి చేసిన ఉపాధ్యాయుడిపై తన అనుచరుడిపై కేసు నమోదైంది.దీంతో తట్టుకోలేని ఈ ఉపాధ్యాయుడు గొడవ జరిగిన మూడవ రోజు తన అంగ, అర్ధ, రాజకీయ బలంతో దాడిలో గాయపడిన ఉపాధ్యాయ దంపతులపైన ఏకంగా 4 సెక్షన్‌లతో కేసులు పెట్టించినట్లు సమాచారం.ఈ సెటిల్మెంట్‌కు దాదాపుగా రూ.3 లక్షల పైగా చేతులు మారినట్లు తెలుస్తోంది.



క్రీడలు మానసిక రుగ్మతలను రూపుమాపుతాయి


నవతెలంగాణ-సూర్యాపేట

క్రీడలు మానసిక రుగ్మతలను రూపుమపుతాయని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థి యువతలో శారీరిక సౌష్టవంతో పాటు మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.నియోజకవర్గ స్థాయి జీజేఆర్ కప్ క్రీడాపోటీలను ఆదివారం స్థానిక జూనియర్ కళాశాలలో ఆయన ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థి యువతలో క్రీడాస్ఫూర్తిని ఇనుమడింపచేసేందుకే గ్రామీణ స్థాయి మొదలు నియోజకవర్గ స్థాయివరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.గ్రామీణప్రాంత క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేసిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి,రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ సోమా భరత్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ,జీజేఆర్ కప్ క్రీడాపోటీల నిర్వాహకులు, మంత్రి జగదీశ్‌రెడ్డి తనయుడు గుంటకండ్ల వేమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో శ్రీ మరమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మారమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం మల్లికార్జున్, ఎంపీటీసీ సామల వెంకటేష్, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, బీఆఎస్ మండల అధ్యక్షులు జనగంపాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్‌గౌడ్, ర్యాకెళ్ళ శ్రీనివాస్, సందెలసుధాకర్, హరిబాబు, సోమయ్య, బొట్టు మల్లేశం,చిందంహరిబాబు, కళ్లెంసుజాత, పోల ప్రవీణ్, పల్లిపాటిరవికుమార్, సామల చందు, కట్కూరివేణు, మచ్చకృష్ణ, పాల్లేపాటిరాంరెడ్డి, మధిర వినోద్, గుమ్ముల మధు, గుమ్ముల ప్రవీణ్, వినయ్ పాల్గొన్నారు.



నిరుపేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో ఆదివారం పట్టణకేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో లయన్ మూల సుధీర్ 35వ జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన 20 కుట్టు మిషన్లను మూల సుధీర్, డాక్టర్ శ్వేత ప్రియాంక దంపతులు నిరుపేద మహిళలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కట్కం ప్రశాంత్, కార్యదర్శి కొసనం రాంరెడ్డి, ఉప్పు అంజనేయులు, కాసుల వెంకటేశం, ఎమ్.డి.అత్తార్‌పాషా, సిలివేరు మంగయ్య, వేముల నర్సింహ, సూరోజు సత్యనారాయణ, పోలోజు శ్రీనివాస్‌చారి, మహిళలు పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డిని రైతులే తరిమికొడతారు

నవతెలంగాణ-మోత్కూరు

రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతాంగం గురించి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే రైతులే తరిమికొడతారని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్ హెచ్చరించారు.ఆదివారం మోత్కూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఉద్యమంలో ఎక్కడ ఉన్నాడని, తెలంగాణ పట్ల, ప్రజలు, రైతాంగం పట్ల ఆయన ఏం అవగాహన ఉందన్నారు.ఆంధ్రాబాబు చంద్రబాబు తొత్తుగా పని చేస్తున్నాడని ఆరోపించారు.వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని, 24 గంటల కరెంట్ అవసరం లేదని మాట్లాడే సరికే రైతులు కాంగ్రెసు, రేవంత్ రెడ్డికి పూర్తిగా వ్యతిరేకమయ్యారని, దాన్ని కప్పి పుచ్చుకోవడానికి సీఎం, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ 2వ వార్డు అధ్యక్షుడు బోడ శ్రీను, కూసంపల్లి నర్సయ్య, సోమయ్య, చొల్లేటి నరేష్, మన్నె రాజు, జి.సాయిచంద్,జి.మత్స్యగిరి పాల్గొన్నారు.

యాదవ విద్యావంతుల ఐక్యవేదిక మండల అధ్యక్షుడిగా బాలకృష్ణయాదవ్

నవతెలంగాణ-బొమ్మలరామారం

యాదవ విద్యావంతులు ఐక్యవేదిక మండల అధ్యక్షునిగా మండలంలోని సోలిపేట గ్రామానికి చెందిన ఈటబోయిన బాలకృష్ణయాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు చలకని వెంకటేశ్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించి నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాలకృష్ణయాదవ్ మాట్లాడుతూ ..తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు చలకానివెంకటేశ్ యాదవ్, గుండెబోయిన అయోధ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు ఆనంద్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.మండలంలో యాదవ విద్యార్థి సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.



స్కూల్ స్వీపర్ల సమ్మెకు సీపీఐ(ఎం) మండల కమిటీ మద్దతు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో స్కూల్ స్వీపర్లు చేస్తున్న సమ్మెకు సీపీఐ(ఎం) మండల కమిటీ తరపున మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ స్వీపర్లు 25 ఏండ్ల నుండి అతి తక్కువజీతాలతో చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం రూ.27 వేలివ్వాలని కోరారు.ఈఎస్ఐ,పీఎఫ్ 60 ఏండ్లు వాళ్ల ప్లేస్‌ల్లో వాళ్ళ కుటుంబానికి ఒకరికి అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎల్లాంల వెంకటేశ్, సీపీఐ(ఎం) ఆఫీస్ కార్యదర్శి వెంకటేశ్, స్కూల్ స్వీపర్ల కమిటీ లీడర్లు చంద్రయ్య, కార్మికులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని పటేల్ గూడెం గ్రామానికి చెందిన మామిడాల శివయ్య ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆదివారం పరామర్శించారు.రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బంద్రు జహంగీర్, ఉపసర్పంచ్ లక్ష్మీ, అంజయ్య, వార్డుసభ్యులు మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కందడి ప్రకాష్‌రెడ్డి, కాల్వ నర్సిరెడ్డి, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గజం యాదమ్మ కుటుంబసభ్యులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆదివారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి,యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండపల్లి మహేష్,నాయకులు గుండెరవి, సొంటెంహరీష్,సాయి, లాలి, సాయి, పవన్, కల్యాణ్,చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

18,19వ తేదీల్లో యాదగిరిగుట్టలో సీఐటీయూ రాజకీయ శిక్షణాతరగతులు

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 18,19వ తేదీల్లో యాదగిరిగుట్టలో నిర్వహించనున్న సీఐటీయూ రాజకీయ శిక్షణాతరగతులు జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ విజ్ఞప్తి చేశారు.ఆదివారం సీఐటీయూ రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకమునుపే పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను చట్టాలను మన దేశ ప్రధాని నరేంద్రమోడీ రద్దుచేసి నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికులకు నష్టం చేస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను చేస్తూ చేస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల నుండి వలసలు రావడంతో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు తక్కువ వేతనాలతో 12 గంటల పని చేయిస్తూ కార్మికుల శ్రమదోపిడి చేయిస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐటీయూ కన్వీనర్ గంధమల్ల మాతయ్య, మున్సిపల్ కార్మికులు బట్టు కొండయ్య,గద్దెయాదగిరి, రాజలింగం, సిరిపంగి రవి, చల్లరాజయ్య, మాచర్ల రాములు, కొమ్ము వరమ్మ, చల్ల శ్యామల,అండాలు పాల్గొన్నారు.

నాగరాజు మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని శ్రీనివాస్‌పురం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు గిరబోయిన నాగరాజు అకస్మాత్తుగా చనిపోవడం ఆ పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు.ఆదివారం మృతుని మృతదేహానికి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, నాయకులు పరుశరాములు, శ్రీనివాస్, రాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

బీబీనగర్ : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని గూడూరు గ్రామం వద్ద జాతీయ రహదారి పై చోటుచేసుకుంది.ఎస్సై యుగంధర్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుండి భువనగిరి వైపు విష్ణు,శ్రీనుతో కలిసి తమ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుడూరు వద్దకు రాగానే అదే దారిలో వెనుక నుండి గుర్తు తెలియని వహనం ఢీకొట్టడంతో పల్సర్ పై ఉన్న సప్పిడి శ్రీను రోడ్డుపై పడడంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. యువకునిది రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలం, రాంపూర్ గ్రామం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫార్మాకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలి



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

గట్టుప్పల్-పుట్టపాక మధ్యలో నిర్మించతలపెట్టిన కాంతి ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ఫార్మా వ్యతిరేక అఖిలపక్ష పోరాట కమిటీ నిర్ణయించింది.ఆదివారం గట్టుపల్లి మండల కేంద్రంలో కన్వీనర్ కర్నాటి మల్లేషం అధ్యక్షతన ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్లా శివశంకర్ మాట్లాడుతూ పచ్చని పల్లెల్లో కాలుష్య కారకమైన ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.కాంతి ఫార్మా కంపెనీ అక్రమ అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మా కంపెనీలకోసం స్థలాలు కేటాయించిందన్నారు.ఈ కంపెనీ అక్కడే స్థాపించాలని సూచించారు.ఫార్మా కంపెనీ కాలుష్యం వల్ల చేతి వృత్తులు దెబ్బతినడంతో పాటు ప్రజలు రోగాల బారినపడుతారన్నారు.బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం మాట్లాడుతూ కాంతి ఫార్మా కంపెనీ తనపై చేస్తున్న అసత్య ఆరోపణలపై పరువునష్టం కేసు వేస్తానన్నారు.ప్రజలందర్నీ సమీకరించి ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పుట్టపాక సర్పంచ్ సామల భాస్కర్ మాట్లాడుతూ రేపటి నుంచి రిలే నిరాహారదీక్షలు ఫార్మా బాధిత అన్ని గ్రామాలలోనూ చేయనున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,సీనియర్ జర్నలిస్టు భీమగాని మహేష్‌గౌడ్, సీపీఎం నాయకులు చాపలమారయ్య,ఎండి రబ్బానీ,సీపీఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, రాపోలు సత్తయ్య, కాంగ్రెస్‌అధ్యక్షుడు సామల యాదయ్య, భీమగాని మల్లేషం, నూర్‌మహ్మద్,సుక్క కృష్ణ, రైతుబంధుమండల అధ్యక్షుడు ఎం.సత్తయ్య,అమరేందర్,పెట్టుగాళ్ళ అంజయ్య,పాషాఖాన్, కర్నాటి అబ్బయ్య,పెద్దగాని రాఘవేంద్ర, రమేష్, ఖమ్మం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పురపాలక కేంద్రంలోని పలు వార్డులలో పలు అభివృద్ధి పనులను ఆదివారం పరిశీలించి నాణ్యత లోపించకుండా పనులు చేపట్టాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక గత ప్రభుత్వాలు చేయలేని సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను బీఆర్ఎస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు చేశామన్నారు.మున్సిపాలిటీలో జరుగుతున్న పనులలో నాణ్యత లోపాలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఎమ్మెల్యే రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.బోనాల జాతరలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి,వైసీపీ పాక వెంకటేశం, పార్టీ అధ్యక్షులు వాటి సుధాకర్‌రెడ్డి,కౌన్సిలర్ చక్రపాణి, రేణుక ఎల్లమ్మ దేవాలయం సభ్యులు పాల్గొన్నారు.



స్కాలర్‌షిఫ్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



నవతెలంగాణ-వలిగొండ

విద్యార్థిల పెండింగ్ స్కాలర్‌షిఫ్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో మండల కార్యదర్శి వేముల నాగరాజు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ. 5100 వేల కోట్ల స్కాలర్‌షిఫ్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు.సరైన సమయానికి స్కాలర్‌షిఫ్‌లు రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం బంగారు తెలంగాణ చేస్తున్నారంటూ చెప్తున్నా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మాత్రం 25 వేల మంది ఉపాధ్యాయులు ఖాళీగా ఉంటే ఏ విధంగా నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పోలేపాక విష్ణు, ఉపాధ్యక్షులు వేముల జ్యోతి బస్,అజయ్, వేములకొండ వంశీ, బత్తిని మణికంఠ, రంజిత్ కాటంరాజు, తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-మోత్కూరు

చేనేత సంఘాల్లో, మాస్టర్ వీవర్స్ వద్ద నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను టెస్కో ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు.మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పద్మశాలి కాలనీలో ఆదివారం చేనేత కార్మికుల సమావేశం నిర్వహించారు. గతంలో చేనేత సహకార సంఘాల్లో కార్మికులు నేసిన బట్టలను ఆప్కో ద్వారా కొనుగోలు చేసేవారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆప్కోను టెస్కోగా మార్చి కొనుగోళ్లు పూర్తిగా తగ్గించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో చేనేతకు నిధులు కేటాయించడం లేదని, కార్మికులు నేసిన బట్టలకు మార్కెట్ సదుపాయం కల్పించకపోవడంతో కార్మికుల ఉపాధి దెబ్బతింటుందని, పని లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రూ.కోట్ల విలువైన బట్టలు పేరుకపోవడంతో అవి అమ్ముడుపోక కార్మికులకు పని లేకుండా పోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం హ్యాండ్లూమ్ బోర్డును ఎత్తేసి జీఎస్టీ పేరుతో భారం మోపిందని, నూలు, రంగులు, రసాయనాల ధరలు పెరగడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చేనేతపై జీఎస్టీ పూర్తిగా ఎత్తేయాలని, పేరుకపోయిన వస్త్రాలను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేయాలని, కార్మికులకు రూ.పది లక్షలతో వర్క్ షెడ్తో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, బడ్జెట్లో నిధులు పెంచాలని కోరారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వంగర్ రాములు, నాయకులు పసునూరి నారాయణ, రేగోటి యాదగిరి, కస్తూరి సంజీవ, వంగరి ధనమ్మ రేణుక, లక్ష్మీ, పసునూరి రమేష్, రేగోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శిగా సతీష్‌యాదవ్



నవతెలంగాణ-అడ్డగుడూర్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్వీహోటల్ హాలులో యాదవ విద్యా వంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ విద్యావంతుల వేదిక సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్‌యాదవ్, గుండెబోయిన అయోధ్యయాదవ్ హాజరయ్యారు. ఈ వేదికలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అడ్డగూడూరు మండలానికి చెందిన మంటిపల్లి సతీష్ యాదవ్(ఉస్మానియా యూనివర్సిటీ) ని యాదాద్రి భువనగిరి జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్లు యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట యాదవ్(హైకోర్టు అడ్వకేట్) తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మంటిపల్లి సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా నియామకమైన వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ హక్కుల సాధన కోసం ఆగస్టు 13 న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జరగబోయే యాదవ యుద్ధబేరి సభకు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ముందుగా సభ పత్రికను వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది నోముల సైదులుయాదవ్ ,జిల్లా కార్యదర్శి పాక సింహాద్రి యాదవ్, ఉపాధ్యక్షులు ఎల్లాంల వీరస్వామి యాదవ్, మండల అధ్యక్షులు లొడంగి మల్లేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి శీల మధుయాదవ్, నాయకులు పవన్ పాల్గొన్నారు.

సీఐటీయు జిల్లా స్థాయి తరగతులను జయప్రదం చేయండి

- సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 18న యాదగిరిగుట్టలోని మున్నూరుకాపు ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్న సీఐటీయు జిల్లాస్థాయి తరగతులను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా పిలుపునిచ్చారు.ఆదివారం మండలపరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని మినీ గూడ్స్ వెహికల్ జనరల్‌బాడీ సమావేశం జొన్నకంటి దేవయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి తరగతులను జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు.అనంతరం పాషా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి ఈ తరగతులు ఉపయోగపడ్తాయన్నారు. ఈ తరగతులకు అన్ని రంగాల కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బి.లింగస్వామి, గిరికటి నరేందర్, దౌడి నర్సింహ, గుర్రం గురువయ్య, సుధాకర్, సలీమ్, ఇలియాస్ పాల్గొన్నారు.



దాణా దుకాణం, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో చోరీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శనివారం రాత్రి రైల్వే గేట్ వద్ద దాన దుకాణం, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో చోరీ సంఘటన చోటుచేసుకుంది.బాధితులు బి.కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... రాత్రి 9 గంటల సమయంలో దాణా, పాలసెంటర్‌ను పక్కనే ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి రెక్కి నిర్వహించాడు. సీసీ ఫుటేజీఆధారాల ప్రకారం అనంతరం 11:15 నిమిషాల ప్రాంతంలో షాపు వెనక నుండి దుకాణంలోకి ప్రవేశించి కౌంటర్‌లో ఉన్న 7000 రూపాయల నగదును అపహరించాడు.పక్కన ఉన్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో దాదాపు రూ.8 వేలను అపహరించాడు.ఆదివారం బాధితులు జరిగిన విషయాన్ని పోలీసులకు సమాచారం అందించడంతో దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గుజ్జలో గొర్రెలు పంపిణీ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ముఖ్య మంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెలను ఆదివారం గుజ్జ గ్రామంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఒక్కో యూనిట్‌కు 20 గొర్రెలు ఒక గొర్రె పోటేలు చొప్పున రూ.1,58,000 లు చొప్పున 15 మంది లబ్దిదారులకు గొర్రెలు పంపిణీ చేశారు. గొర్రెలు పంపిణీ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు,మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మునుగోడు ఎమ్మెల్యే కోసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువుల డాక్టర్ వేకన్న ,సర్పంచ్ మైల యాదవరెడ్డి,బాలం నర్సింహ,బాలం బిరయ్య,బాలం లింగయ్య,మంగ పిచ్చమ్మ,జమ్మి నరసింహ,బాలం ఐలయ్య,మంగ బిరయ్య,బాలం మల్లయ్య,మంగనర్సింహ,మంగ శంకరయ్య,మంగ కృష్ణ,మంగ శ్రీశైలం,మంగ నర్సింహ,మంగ శ్రీశైలం,నర్రి నరసింహ తదితరులు పాల్గొన్నారు..



బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలం ఇస్కిల్ల గ్రామానికి చెందిన పార్టీల వారు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పార్టీలోకి ఆహ్వానించారు. అందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో పోశబోయిన నర్సింహ, జిల్లా వెంకయ్య, బందెల శంకర్, బందెల దుర్గ రామ్, వెల్లంలగిరి, కావేటి సత్య బందెల రవి, ఉపేందర్, మాసంపల్లి శివ, దండింపల్లి శ్రీను, పాపయ్య మహేష్, తిరుపతి, బాల రాజ్, సైదులు వెంకన్న, శివ తదితరులు పాల్గొన్నారు.



టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షున్ని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు ఆదివారం హైదరాబాదులో ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎనగాండ్ల సుధాకర్,ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, కాన్రాజ్ శివశంకర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అనాజీపురంలో కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని అనాజీపురం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు బత్క అశోక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అనాజీపురం ఇన్‌చార్జి జడల యాశీల్‌గౌడ్ సమక్షంలో గ్రామ స్థాయిలో బూతు, వార్డు ఇన్‌చారిజలను నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాశీల్ గౌడ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పని చేయాలని నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో అనాజీపురం బీఆర్ఎస్ నాయకులు బొల్లెపల్లి అరవింద్, నర్సింహ, బొల్లెపల్లి మాణిక్యం, బీరప్ప, కడారి ఐలయ్య ఎదునూరి రాములు,బొల్లెపల్లి మల్లయ్య , శ్రీరాం నర్సింహ,సుర్వంగ ఐలయ్య,రాచమల్ల సందీప్ మాకొల శివ, బత్క నవీన్, లింగస్వామి, శ్రీరాంశరత్, అశోక్, గుంజబాబు, ఎండి నవాబ్, రాజారాం, ఎదునూరు రాములు, జనగామ స్వామి, కొత్తపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి సత్యనారాయణ, గడుగు శ్రీకాంత్, ఎదునూరి శివ ,నరేష్ లు పాల్గొన్నారు.

బీటీరోడ్డు రెన్యువల్ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నుండి వివిధ గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డు రెన్యువల్ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య పనులను పరిశీలించారు. సంబంధిత ఆర్‌అండ్‌బీ ఏఈ భరత్‌కు, సైట్ ఇంజనీర్లకు తగు సూచనలు ఇచ్చారు.ఎమ్మెల్యేగా గొంగిడి సునీత గెలిచినప్పటివరకు 48 గ్రామాలకు కనీస రోడ్డు సౌకర్యం కూడా లేని గ్రామాలు ఉన్నాయన్నారు.ఆయా గ్రామాల్లో లింక్ రోడ్స్, బీటీరోడ్డు వేయించి ఆలేరు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారన్నారు.ఎమ్మెల్యేను బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ.శ్యామ్‌సుందర్‌రావు విమర్శించడం సరికాదని ఖండించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్‌గౌడ్,ఆర్‌అండ్‌బీ ఏఈ,సైట్ ఇంజనీర్ రమేష్, బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలేటి సంతోష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుతథ్యం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ ఘన విజయం తథ్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం అన్నారు.ఆదివారం భూధాన్ పోచంపల్లిలో ఆ పార్టీ 10,11,13వ వార్డుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జరగబోయే ఎన్నికల్లో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గెలుపు కొరకు ప్రయత్నం చేయాల్సిందిగా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ ద్వారా గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఇప్పుడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలని క్లుప్తంగా కాంగ్రెస్ శ్రేణులకు వివరించామన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు మరి నర్సింహారెడ్డి,గుణగంటి రమేష్, కౌన్సిలర్లు భోగభానుమతి, విష్ణు, మోట రజిత, రాజు, మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ,కడివేరు వెంకటేశం, వేముల పాండు, సూరపెల్లి రాము ,గునిగంటి వెంకటేశం, చేరాల సుధీర్, బిజిలికుమార్, గోలియాదగిరి, పెండెం కైలాసం, సూరపల్లి శ్రీనివాస్ చిక్క భిక్షపతి గుండేటి శ్రవణ్ పాల్గొన్నారు.

వీవర్ సెల్ జిల్లా చైర్మెన్‌గా గుర్రం శ్రీనివాస్‌నేత

భువనగిరి:పట్టణానికి చెందిన గుర్రంశ్రీను నేత కాంగ్రెస్ అనుబంధ సంఘమైన వీవర్ సెల్ జిల్లా చైర్మెన్‌గా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా గుర్రం శ్రీను నేత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ప్రమోద్‌కుమార్‌కు,తంగెళ్లపల్లి రవికుమార్‌కు, బర్రె జహంగీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతం కోసం తనవంతుగా పని చేస్తానని, కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు.

బీజేపీ గెలుపుఖాయం

నవతెలంగాణ-మోత్కూరు

రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని ఆ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య అన్నారు. మోత్కూరు మండలం అనాజిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బీజేపీ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నాయకుల ఆగడాలు పెరిగిపోతున్నాయని, అభివృద్ధి కుంటుపడి సమస్యలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, దీటి సందీప్, మరాటి అంజయ్య, కాప రవికుమార్, కూరాకుల వెంకటేశ్వర్లు, మల్లెపాక సాయిబాబా, వేల్పుల బంగారుస్వామి, శ్యాంసుందర్ రెడ్డి, గుంటి సతీష్ కుమార్, గుడె మధుసూదన్, జక్కుల రాము, రాదారపు మల్లేష్, నర్సింగ్, మహేష్, నోముల వెంకన్న, కమ్మగాని సైదులు, జింకల మల్లయ్య, వెంకన్న, బాలనర్సయ్య, ఎస్.వెంకన్న, సురేష్, దీన్ దయాల్ పాల్గొన్నారు.

ఆగస్టు 6 నుండి ప్రజాఆశీర్వాద యాత్ర

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజైన ఆగస్టు 6 నుండి సూర్యాపేట నియోజకవర్గంలో తెలంగాణ జన సమితి నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మార్జున్ నాయకత్వంలో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించనునట్లు తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమా శంకర్, జిల్లా అధ్యక్షులు మాండ్రమల్ల యాదవులు తెలిపారు. ఆదివారం స్థానిక తెలంగాణ జన సమితి కార్యాలయంలో వారు మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల వారిగా అన్ని ప్రాంతాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని ఆశించామని కానీ అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు అభివృద్ధిని మరిచి కాంట్రాక్టులు, కమీషన్లే లక్ష్యంగా పనిచేస్తున్నారని విమర్శించారు. సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రి జగదీశ్‌రెడ్డి రెండు మూడు కట్టడాలను చూపిస్తూ మొత్తం నియోజకవర్గ అభివృద్ధిని తానే చేసినట్లుగా భజన కీర్తనలు చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ, కిరణ్‌కుమార్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు వినయ్‌గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి, జిల్లా నాయకులు బొడ్డు శంకర్, పట్టణ అధ్యక్షుడు బంధన్ నాయక్, మండలఅధ్యక్షులు సుమన్‌నాయక్, ఆత్మకూరు మండల నాయకులు కొల్లు కృష్ణారెడ్డి, సూర్యాపేట మండల పార్టీ కోఆర్డినేటర్ వలికి గోవర్ధన్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు మూడ్ మల్సూర్, దేవత్ సతీష్, యువజన సమితి జిల్లా నాయకులు యాకూబ్‌రెడ్డి, పట్టణ నాయకులు క్రిష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లింగమంతుల స్వామిని దర్శించుకున్న సంకినేని

నవతెలంగాణ-చివ్వెంల

బీజేపీ ఆధ్వర్యంలో దురాజ్‌పల్లిలోని శ్రీ లింగమంతుల స్వామి దేవాలయంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ప్రత్యేక పూజలు చేసి మున్నూరుకాపు భవనంలో టిఫిన్ డబ్బా ఇష్టాగోష్ఠి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంకినేని మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు అందరం కలిసి ఒక చోట కూర్చుని మాట్లాడు కుంటూ భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో బీజేపీ సూర్యాపేట నియోజకవర్గ కార్యకర్తల కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అధికారుల బదిలీలు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎలక్షన్ ప్రక్రియలో భాగంగా నియోజకవర్గంలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి బదిలీ అయ్యారు. వెంకటేశ్వర్‌రెడ్డి స్థానంలో డీజీపీ కార్యాలయం నుంచి అధికారుల ఆదేశాల మేరకు బీ.ప్రకాష్ బాధ్యతలు చేపట్టనున్నారు. వెంకటేశ్వర్‌రెడ్డి డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయమని అధికారులు ఆదేశించారు. ఎలక్షన్ ప్రక్రియలో భాగంగానే ఈ సాధారణ బదిలీలు జరిగినట్లుగా తెలుస్తుంది. మండలంలో విధులు నిర్వహిస్తున్న పలువురు ఎస్సైలు సైతం బదిలీలు కానున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా ఆర్డీవో కిషోర్‌కుమార్ బదిలీపై భద్రాచలం మొబైల్ కోర్టు పోస్టింగుకు వెళ్లనున్నట్లు సమాచారం. ఆయన స్థానంలో ఖమ్మం జిల్లా కల్లూరు ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సాధారణ బదిలీలో భాగంగా కోదాడ ఆర్డీఓకు బదిలీ అయ్యారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలోని ఎమ్మార్వోలు సైతం బదిలీలు కానున్నట్టు సమాచారం. దీంతో నియోజకవర్గంలో ఎన్నికల హడావిడి మొదలైనట్లు కనిపిస్తుంది.

జీనియస్‌లో బోనాల సంబురాలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని జీనియస్ హైస్కూల్లో విద్యార్థులు తెలంగాణ పండుగలకు సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ మన యొక్క సంస్కృతి సంప్రదాయాలు పండుగ వాటి ప్రాముఖ్యతను విద్యార్థులలో అవగాహన కల్పించడానికి బోనాల పండుగను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పోలు రాజు వేషధారణ, విద్యార్థుల నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ దామస్‌చాకో, జి.రవి, అకాడమి కో- ఆర్డినేటర్ జేమేష్‌పటేల్, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-ఆలేరురూరల్

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె 11వ రోజుకు చేరుకుందని జేఏసీ మండల అధ్యక్షులు గ్యాదపాక రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగింది. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు లక్ష్మీ, యాదగిరి, ఉప్పలమ్మ, దేవయ్య, అంజయ్య, దివ్య, జహంగీర్, యాకోబు, బాబు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ 11వ రోజు సమ్మెలో భాగంగా వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు, పంచాయతీ కార్మికుల జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల కార్యదర్శి నకిరేకంటి రాము, నాయకులు కారోబార్ శుభకోటి శ్రీనివాస్‌చారి, ఎండి బాబు, శ్రీను, దండిగాసైదులు, పాలెంస్వామి, గాదెఎల్లయ్య, గాదెచంద్రయ్య, మంచాల రేణుక, కందులనర్సింహ, మేడి రామచంద్ర, మంటినాగరాజు, నారపాక శంకరయ్య, ఉప్పునూతల నర్సింహ, ఆనగంటి మహేష్, నల్లసుగుణమ్మ, కాడయాదమ్మ, జింక లక్ష్మమ్మ, బంటు లక్ష్మమ్మ, గాద మంగమ్మ, బాచుపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: పట్టణంలో జీపీ కార్మికులు భిక్షాటన చేసిన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: పట్టణకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరింది. ఈ సమ్మెలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మాండ్ర శ్రీను సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ సమ్మెలో ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెల్మర్తి నర్సింహ, గుడ్డేటి పాపయ్య, కారోబార్లు నవ్య, భిక్షపతి, శివాజీ, కార్మికులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో....



ఆలేరులో...

నూతనకల్ : మండలకేంద్రంలో జీపీ కార్మికులు అర్ధనగ్నంగా సమ్మె నిర్వహించారు. సమ్మెకు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ అధ్యక్షుడు నకిరేకంటి శంభయ్య, కార్మికులు హరిబాబు, వెంకన్న, సురేష్, అబ్బాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ఎస్ : జీపీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని భిక్షాటన చేస్తూ ఆత్మకూర్ఎస్, నెమ్మికల్ గ్రామాల్లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తన్నీరు వెంకన్న, అశోక్, సైదులు, యాదగిరి, నాగన్న, శ్రీను, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీని పరామర్శించిన అసెంబ్లీ చీఫ్ మార్షల్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఎంపీపీ నెమ్మాది భిక్షం సూర్యాపేటలోని శివజ్యోతి ఆస్పత్రిలో కాలుకు ఇటీవల శస్త్రచికిత్స చేపించుకోగా ఆయనను తెలంగాణ అసెంబ్లీ చీఫ్ మార్షల్ తొగరు కరుణాకర్ ఆయన నివాసానికి వచ్చి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో ఆయనతో పాటు పీఏసీఎస్ చైర్మన్‌లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, నెమ్మాది కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మధ్య చీలిక తెచ్చే సినిమాలను బహిష్కరిద్దాం

సూర్యాపేట : సినిమాల పేరుతో చరిత్రను వక్రీకరించి, విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల మధ్య చీలిక తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్న చర్యలను ప్రజలు, ప్రజా తంత్ర వాదులు, మేధావులు తిప్పి కొట్టాలని తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంతుల మధు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గూడూరు నారాయణరెడ్డి ప్రొడ్యూసర్‌గా సైలెంట్ జీనోసైడ్ ఆఫ్ హైదరాబాద్ ట్యాగ్ లైన్‌తో రజాకార్ అనే సినిమా పోస్టర్ రెండ్రోజుల కింద చిత్ర యూనిట్ విడుదల చేసిందని, ఈ పోస్టర్ కేవలం ఒక వర్గం ప్రజలపై మరొక వర్గం దాడిగా చూపుతూ ప్రజల మధ్య వైషమ్యాలు తీసుకొచ్చేలా ఉందని ధ్వజమెత్తారు. ఈ సినిమాలో తెలంగాణ ప్రజల సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించి, ప్రజల మధ్య చీలిక తెచ్చేలా, మతోన్మాదన్ని రెచ్చగొట్టేలా తీసి విడుదల చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర హైకోర్టు, సెన్సార్ బోర్డు స్పందించి ప్రజల మధ్య చీలిక తీసుకొచ్చే సినిమాలను బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు.

దళిత సంక్షేమసంఘం మండల అధ్యక్షుడుగా గూనిరాజు

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ దళిత సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా గూని రాజు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుర్రాల పరమేష్ నియామకపత్రాన్ని అందజేసి మాట్లాడారు. తెలంగాణలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమన్నారు. దళిత సంక్షేమ సంఘం నాయకులు ప్రవీణ్ మాట్లాడుతూ సంఘం నియమ, నిబంధనలకు కట్టుబడి ఉండాలన్నారు. నిరంతరం దళిత సంక్షేమం కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి స్వామి, జినుకకుమార్, పోలే అరుణ్‌కుమార్, పందుల యశ్వంత్, వీరపురి జగన్, సందపాక దశరథ తదితరులు పాల్గొన్నారు.

24 గంటల కరెంటే ముద్దు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

24 గంటల విద్యుత్ సరఫరాతో, మూడు పంటలు పండించేదే ముద్దని, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి చెప్తున్నట్టుగా మూడు గంటల కరెంటు వద్దని ఆలేరు శాసన సభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 24 గంటలు ఉచిత విద్యుత్ వ్యవసాయాన్ని ఓ పండుగలా మార్చింది ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి కృషితో రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు చాలు అంటూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాను సమర్థిస్తూ రైతులు స్వాగతిస్తున్నారన్నారు.

18న ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 18వ తేదీన శరత్ లేజర్ కంటి హాస్పిటల్ వరంగల్ వారిచే ఉచిత వైద్య కంటి శిబిరం ప్రభుత్వ రిటైర్ ఉపాధ్యాయుల సంఘం ఆఫీస్‌లో నిర్వహించనున్నట్టు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చెన్నా సోమయ్య, కొప్పుల వీరారెడ్డి తెలిపారు. మఠంపల్లి మేళ్లచెరువు మండలాల వారికి కూడా కంటి పరీక్షలు ఈ శిబిరంలో నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఉద్యోగస్తులకు, రిటైర్ ఉద్యోగులకు వారి మీద ఆధారపడ్డ వారికి ఈహెచ్‌ఎస్ హెల్త్ కార్డు ఉన్నవారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు చేయించనున్నట్టు తెలిపారు.

హైదరాబాద్ నుండి యర్రవరంకు బస్సులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో స్వయంభుగా వెలసిన ఉగ్ర బాల నరసింహస్వామి దర్శనం కోసం భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ ఎంజీబీఎస్ బస్టాండ్ నుండి ఎర్రవరం గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్టు డిపో మేనేజర్ డీ.శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా కోదాడ బస్టాండ్ నుండి ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ప్రతి 30 నిమిషాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి సమాచారం కోసం 9959226302 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఉండ్రుగొండలో రుద్రాభిషేకం

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయప్రాంగణములో కొలువైయున్న శ్రీ ఉమామహేశ్వరస్వామి కి ఆదివారం ఘనంగా రుద్రాభిషేకం చేశారు. ఆరుద్రనక్షత్ర ప్రయుక్త ఆషాడమాసశివరాత్రి, కర్కాటక సంక్రమణ దక్షిణాయణ పుణ్యకాల ప్రవేశ సందర్భంగా బ్రహ్మశ్రీ మనోహరశర్మగారి ఆధ్వర్యంలో మహన్యాసపూర్వక రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా జరిలించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్యూషన్ సెంటర్లు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అక్షర ఫౌండేషన్-సూర్యాపేట ఆధ్వర్యంలో యాస వెంకటరెడ్డి జ్ఞాపకార్థం యాస శృతి (రైతుబంధు) సౌజన్యంతో గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ట్యూషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్టు ఆ ఫౌండేషన్ చైర్మెన్ యాస రాంకుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం చందుపట్లలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం మద్దిరాల మండలం చందుపట్ల ప్రభుత్వ పాఠశాలలో అక్షర ట్యూషన్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ ట్యూషన్ సెంటర్ లో ఉదయం 6 గంటల నుండి 7:30 వరకు, సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు, సెలవు రోజుల్లో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 4 గంటల వరకు 1వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు స్టడీఅవర్స్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సెంటర్‌లో విద్యార్థులకుహోం వర్క్ చేయించడం, చదివించడం, సందేహాలను నివృత్తి చేయడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థి సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి కృషి చేయనున్నట్టు తెలిపారు. విద్యార్థులు పాఠశాల అనంతరం మొబైల్ ఫోన్స్ అలవాటు కాకుండా, అనవసర వ్యసనాలకు గురికాకుండా ఉండాలనేది ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ కస్తూరి రాణి శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాస మల్లారెడ్డి, వాసిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, దండ శంకర్‌రెడ్డి, చోల్లేటి ఉపేంద్రాచారి పాల్గొన్నారు.




చదువుల నిలయం... సమస్యల వలయం

- సమస్యల నిలయంగా బీసీ గురుకులం
- మెనూలో లోపించిన నాణ్యత
- కనీస సదుపాయాలు లేక విద్యార్థుల ఇబ్బంది
- తరగతి, తినేందుకు ఒకటే గది

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సకల వసతులతో తెలంగాణలో గురుకులాలను నడిపిస్తున్నాం.. గురుకులాలలో చదివేందుకు ఉన్నోళ్లు కూడా లైన్లో క్యూ కడుతున్నారు.దేశంలోనే మన గురుకురాలు గొప్పవి.. ఒక్కొక్క విద్యార్థిపై లక్షల రూపాయలను ఖర్చు పెడుతున్నాం. అధికార పార్టీ నేతలు, అధికారులు పలుమార్లు చెప్పే మాటలు ఇవి. కానీ వాస్తవానికి అక్కడ పరిస్థితులు వేరు. గతంలో గురుకులాలలో చదివి కొలువులు కొట్టేవారు అని చెప్పుకునేది. కానీ ప్రస్తుతం పరిస్థితి మారింది. ప్రస్తుత ఏ గురుకులంలో చూసిన వసతులు తక్కువ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అసలే ఇరుకు గదులు. అక్కడే చదువు, అక్కడే తిండి. కాలకృత్యాలు తీర్చుకోవడానికి చాలీచాలని బాత్రూంలు, చుట్టూ ప్రహరీ గోడ లేక భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థులు. చదువుతోనే చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు నాంది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు అధికారులు, పాలకులు పదేపదే చెబుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం సమస్యలు పరిష్కారం కావడం లేదు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డు లో ఉన్న అప్పాజీపేట బాలికల బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలను సమస్యలు వెంటాడుతున్నాయి. మునుగోడు రోడ్ లో ఉన్న అప్పాజీపేట గురుకుల పాఠశాలలో ఐదు నుండి ఇంటర్ మొదటి సంవత్సర వరకు అప్పాజీపేట పాఠశాల, కళాశాల కొనసాగుతూ ఉండగా చందుపట్ల కు సంబంధించిన ఇంటర్మీడియట్ కూడా ఈ భవనంలోనే కొనసాగుతూ ఉంది. సుమారు 720కి పైగా విద్యార్థులు ఈ గురుకుల%శీ% విద్యను అభ్యసిస్తున్నారు. వసతులు తక్కువై విద్యార్థుల సంఖ్య ఎక్కువ కావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సరిపడ గదులు లేక విద్యార్థులు తినే డైనింగ్ హాల్ లోనే ఐదవ తరగతి ఎ సెక్షన్ నిర్వహిస్తున్నారు. గురుకుల భవనం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో పాములు వస్తున్నాయని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల సిబ్బంది సరిగా పనిచేయక హిస్టారీతిగా వ్యవహరిస్తూ విద్యార్థులతో పనులు చేపిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులతో కూరగాయలు కట్ చేయించడం, వడ్డించడం వంటి పనులు చేపిస్తున్నారని పేర్కొంటున్నారు. భోజనాన్ని వడ్డించే ప్రక్రియలో తోటి స్నేహితులకు వడ్డించి చేతులు నొప్పులు పెడుతున్నాయని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు.



ఆహారంలో పురుగులు...

తినే అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతోఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులు గురుకుల పాఠశాలకు వచ్చి సిబ్బంది, ప్రిన్సిపాల్ తో వాగ్వాదానికి దిగారు. అన్నంలో పురుగులు ఎలా వస్తాయి? చూసుకోవాల్సిన బాధ్యత మీపై లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.పత్రిక విలేకరులు,తల్లిదండ్రులు,బీసీ విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో వండిన పదార్థాలను పరిశీలించినప్పుడు అన్నంలో పురుగులు ఉన్నట్లు తేలింది. దీంతో మరింత ఆగ్రహించిన తల్లిదండ్రులుఅక్కడ ఉన్న సిబ్బందిపై మండిపడ్డారు. విద్యార్థులు మాత్రం భోజనాన్ని తినకుండా డస్ట్ బిన్ లో పడవేశారు.

మెనులో లోపాలు...

గురుకుల పాఠశాల, కళాశాలలో మెనూ సక్రమంగా అమలు చేయడం లేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఒక ఆహార పదార్థానికి బదులు మరొక ఆహార పదార్థాలను పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఆదివారం మెనూలో పూరి, చపాతి పెట్టాల్సి ఉండగా దానికి బదులుగా పులిహోరను పెట్టారని, గుడ్డు పెట్టాల్సి ఉండగా పెట్టలేదని తల్లిదండ్రులు ఆరోపించారు. ఇదే విషయాన్ని సిబ్బందిని అడగగా వారు విషయాన్ని దాట వేస్తున్నారని పేర్కొన్నారు.నాణ్యత లేకుండా మెనూ అమలు చేస్తే విద్యార్థులకు ఏమైనా జరిగితే ఎవరిది బాధ్యత అంటూ తల్లిదండ్రులు సిబ్బందిని నిలదీశారు.



జాడ లేని పేరెంట్స్ కమిటీ....

గత కొంతకాలంగా విద్యార్థుల తల్లిదండ్రులతో కమిటీని ఏర్పాటు చేయలేదు. దీంతో విద్యార్థుల బాగోగులు, ఇతర సమస్యలు చర్చించేందుకు వీలు లేకుండా పోయింది. ఇదే విషయాన్ని సిబ్బందిని అడగగా పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేశామని చెబుతున్నప్పటికీ గత కొంతకాలంగా అక్కడ చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం గత సంవత్సరం కూడా పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు.

తనిఖీలు మరిచిన అధికారులు....

జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలను అధికారులు తనిఖీ చేసిన దాఖలాలు లేవు. బీసీ గురుకుల ఆర్ సి ఓ, డి సి ఓ లు ప్రతినెల ఒక్కసారైనా విధిగా ప్రతి గురుకుల పాఠశాలను తనిఖీ చేసి ప్రిన్సిపాల్, ఆధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సంబంధిత అంశాలపై చర్చించి తగు సలహాలు, సూచనలను అందజేయాల్సి ఉంటుంది. కాగా అధికారులు ఎప్పుడు కూడా సరిగా తనిఖీ చేయలేదని, తనిఖీలను మరవటం వల్లే సంబంధిత పాఠశాల సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

అద్దె భవనాలతో అవస్థలు...

రెండు గురుకులాలు ఒకే చోట..

గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు నానా వస్తువులు పడుతున్నారు. జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న అన్ని బీసీ గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. భవనాలను మార్పు చేసిన వేరే చోటికి మార్చిన ప్రతిసారి విద్యార్థులు అక్కడికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అప్పాజీపేటకు సంబంధించిన బీసీ గురుకులంలో చందుపట్ల ఇంటర్ గురుకులం కూడా కొనసాగుతూ ఉంది. గతంలో మునుగోడు రోడ్డులో ఉన్న చందుపట్ల బీసీ గురుకుల పాఠశాలను కట్టంగూరుకు తరలించగా ఇంటర్మీడియట్ అక్కడే ఉంది. గతంలో ఎస్ ఎల్ బి సి సమీపంలో ఉన్న అప్పాజీపేట బీసీ గురుకులం అద్దె భవనంలో కొనసాగేది. అయితే ఆ భవనాన్ని వేరే వారు కొనుగోలు చేయడంతో తప్పనిసరి పరిస్థితులలో ఆ భవనాన్ని ఖాళీ చేసి చందుపట్ల గురుకుల పాఠశాలలో కలిపివేశారు. దీంతో ఒకే భవనంలో అప్పాజీపేట బీసీ గురుకుల పాఠశాల, కళాశాల, చందుపట్ల బీసీ గురుకుల కళాశాలలు కొనసాగుతున్నాయి. దీంతో భవనం సరిపడలేక చాలీచాలని గదులతో విద్యార్థులు నానా తంటాలు పడుతున్నారు.

బాధ్యత ఎవరిది..?

గురుకులంలో ఫ్యాన్లు లేకపోవడం, చుట్టూ పరిసర ప్రాంతాలు సరిగా లేకపోవడంతో ఈగలు, దోమలు వ్యాప్తి చెందుతున్నాయని వాటితో సతమతమవుతున్నామని చదువుపై శ్రద్ధ పెట్టలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. అసలే వర్షాకాలం దోమలు, ఈగలు ఎక్కువగా వ్యాప్తి చెంది వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వస్తాయని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని వారు కోరుతున్నారు.

ఇష్ట రీతిగా వ్యవహరిస్తున్న సిబ్బంది....

అయితగోని జనార్దన్ గౌడ్ (బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు)



జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం వలన గురుకుల పాఠశాల సిబ్బంది ఇష్టా రీతిగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులకు పురుగుల అన్నం పెట్టడం బాధాకరం. ఆదివారం కావడంతో ప్రిన్సిపాల్ లేకపోవడం వల్ల సిబ్బంది మెనూ ప్రకారం వంట చేయలేదు. విద్యార్థుల తల్లిదండ్రులు అడిగితే పొంతన లేని సమాధానం చెబుతున్నారు. అధికారులు తనిఖీలను మరిచారు. పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, సంబంధిత ఆర్ సి ఓ సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించాలి.

సమస్యలను పరిష్కరిస్తాం...

ఎల్లయ్య (గురుకుల కళాశాల ప్రిన్సిపాల్)



విద్యార్థుల తల్లిదండ్రులు నా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తా. అన్నంలో పురుగులు వచ్చాయి అంటే బియ్యాన్ని మార్చేస్తాం. చిన్న చిన్న సమస్యలు సహజమే కానీ అసత్య ఆరోపణలు తగదు. ఉదయాన్నే ఆలూ కుర్మా చేయడం వల్ల గుడ్డు పెట్టలేకపోయారు. సాయంకాలం గుడ్డు పెట్టే ఏర్పాటు చేస్తాం.



ఎన్నో జ్ఞాపకాలు... ఎన్నెన్నో ముచ్చట్లు

- మధురస్మృతులను గుర్తుచేసుకున్న పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2001-2002 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమతో పాటు చదువుకున్న స్నేహితులు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఒక్క చోట చేరి ఆనాటి మధురమైన జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. అనంతరం గురువులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుల గోపాల్, శంకరయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరారెడ్డి, కమలమ్మ, బాయమ్మ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



వైద్యం ఖర్చుల కోసం ఆర్థికసాయం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని హైదరాబాద్‌రోడ్‌లోని వినాయక నగర్ కాలనీకి చెందిన ఆర్టీసీ ఉద్యోగి పగిళ్ల బుచ్చి బాబు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో విషయం తెలుసుకున్న కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు ఆదివారం వారి నివాసానికి వెళ్లి బుచ్చి బాబును పరామర్శించారు. అనంతరం తన కార్యాలయంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి చేతులు మీదుగా బాధితుని భార్యకు రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందజేసిన ఎంపీపీకి బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట ఎంపీటీసీ రాణి రాజునాయక్, వీ.శ్రీనివాస్, డీలర్ పాండు, పీ.యాదయ్య, కందుల వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

రేషన్ బియ్యంలో కల్తీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే రేషన్ బియ్యంలో కల్తీ బియ్యం వచ్చిన సంఘటన ఆదివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన బొడ్డుపల్లి లక్ష్మమ్మ తన రేషన్ కార్డు మీద గ్రామంలో ఉన్న రేషన్ డీలర్ వద్దకు వెళ్లి శనివారం రాత్రి 36 కేజీల బియ్యాన్ని ఇంటికి తీసుకు వచ్చింది. ఆదివారం ఉదయం వంట చేసేందుకు ఓ రెండు కేజీల బియ్యాన్ని నీటితో కడిగి గిన్నెలో నానబెట్టడంతో అందులో కొన్ని బియ్యం దొడ్డుగా బొంగులు నీటిపై తేలాయి. మరికొన్ని బియ్యం రంగు మారి, నూకలుగ ఉండడంతో దీంతో మహిళ తమకు కల్తీ బియ్యం ఇచ్చారని వెంటనే సదురు డీలర్ వద్దకు వెళ్లి తమ బియ్యాన్ని వాపస్ తీసుకుని మరో బియ్యాన్ని ఇవ్వమని కోరగా అందుకు డీలరు నిరాకరించింది. ప్రజా పంపిణీ బియ్యంలో నాణ్యత లేనటువంటి నూకలు, కల్తి బియ్యం పేద ప్రజలకు ఇస్తున్నారని, ఈ రేషన్ బియ్యం వండుకొని తినాలంటే అనారోగ్య బారిన పడతామని సదురు మహిళ వాపోయారు. పేద ప్రజలకు ఇచ్చేటటువంటి రేషన్ బియ్యం నాణ్యమైన బియ్యాన్ని అందజేయాలని పలువురు మహిళలు గ్రామస్తులు కోరుతున్నారు.

విద్య, వైద్యం, ప్రభుత్వ రంగంలోకి తేవాలి...

- బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి
- ఎర్ర జెండాలు ఏకం కావాలి : గాదగోని రవి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

విద్య, వైద్యం, ప్రభుత్వ రంగంలోకి తేవాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని విజయవిహార్‌లో ప్రజా సంఘాల రాష్ట్ర స్థాయి సమావేశం ఎంసీపీఐ(యూ) ప్రజా సంఘాలైన ఏఐకేఎఫ్, ఏఐఏడబ్ల్యూ, ఎఫ్ఏఐసీటీయూ, ఏఐఎఫ్‌డివై, ఎఐఎఫ్‌డిడబ్ల్యు, యూపిఎస్ఎం మైదాన ప్రాంత గిరిజన సంఘంల రాష్ట్ర స్థాయి ఉమ్మడి సమావేశం అఖిలభారత రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వసుకుల మట్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం గాదగోని రవి మాట్లాడుతూ.. జూలై 26 న మండలాలు, ఆగష్టు 21 ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ దేశంలో నెలకొన్న మణిపూర్ సమస్యను 2 నెలలు నుంచి పరిష్కారం చూపకుండా విదేశాల్లో పర్యటన చేస్తూ ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. కేసిఆర్ పాలన తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని డిల్లీ ప్రభుత్వం ముందు తాకట్టు పెట్టిందని తమ పాలనలో జరిగిన అవినీతిపై విచారణకు సిద్ధం కాక పోవటం, కేసిఆర్ కూతురు కవిత పై లిక్కర్ కుంభకోణం ఆరోపణలు రాగానే ఆ కేసు నుంచి ఎలా బయటపడాలి అనే విధంగా బిజెపి తో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో తెచ్చి ప్రైవేటు రంగాన్ని రద్దు చేయాలని రైతుల ఋణాన్ని ఏక కాలంలో రద్దు చేయాలని ఇంటి బంధు పథకం ద్వారా రూ10 లక్షలు ఇవ్వాలని,ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించాలని, చట్ట సభల్లో మహిళకు 50శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం కు గ్యారంటీ కల్పించాలని పని దినాలు పెంచి రోజు వేతనం 600రూపాయలు ఇవ్వాలని, మైదాన గిరిజన రిజర్వేషన్ పెంచాలని, పోడు రైతుల కు పట్టాలు ఇవ్వాలని ఈ సమావేశం తీర్మానించినట్టు తెలిపారు. మొత్తం ప్రజా సంఘాలు అన్ని కలిసి ప్రజా సంఘాల పోరాట వేదికగా ఏర్పడ్డాయని ఈ వేదిక ద్వారా జూలై 26 న మండల తహసీల్దార్ ఆఫీస్‌ల ముందు, ఆగష్టు 21 న ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు పెద్దారపు రమేష్, గోనె కుమారస్వామి, కుంభం సుకన్య, వనం సుధాకర్, వడ్డియ తుకారాం నాయక్, మైదం శెట్టి రమేష్, నర్రా ప్రతాప్, వరి కుప్పల వెంకన్న, ఏ.హంసారెడ్డి, మంద రవి, సైదక్క, వీ.గోపి, కాశీ, తదితరులు పాల్గొన్నారు.

నూతన వాటర్‌ఫిల్టర్ ప్రారంభం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలపరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో పీఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన నూతన వాటర్‌ఫిల్టర్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ.శ్యామ్‌సుందర్‌రావు ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజలు తాగునీటిని కొనుక్కోవాల్సి వస్తుందన్నారు.పేదప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చాలని ఫిల్టర్ ఏర్పాటు చేశామన్నారు.అనంతరం గ్రామ ప్రజలకు మంచినీటి క్యాన్లు పంపిణీ చేశారు.ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సీఎన్‌రెడ్డి, దాసరి మల్లేశం,నకిరేకంటి మొగులయ్య, ఎండి మహమూద్,బందారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, నాగెల్లి సుధాకర్, కమతాల అశోక్‌రెడ్డి, దోగిపర్తి సంతోష్, రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్,అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మ ఉత్సవాలలో పాల్గొన్న కుంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం అనంతారం గ్రామంలో మారమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు ఆదివారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి జిల్లా ప్రజలు, భువనగిరి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు ఎల్లాంల జంగయ్యయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కులవెంకటేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ పాశంశివానంద్, కాంగ్రెస్ నాయకులు ఫకీర్ కొండల్‌రెడ్డి, వల్లందాస్ ఆదినారాయణ, మట్ట శంకర్‌బాబు, విట్టల్‌వెంకటేష్,కోటస్వామి, చుక్కస్వామి, ప్రభాకర్‌రెడ్డి, చిన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలకు కళావేదిక నిర్మాణం అభినందనీయం

- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



పాఠశాలకు కళావేదిక నిర్మాణం అభినందనీయమని మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో గత 13 సంవత్సరాల కింద కొండపల్లి లక్ష్మమ్మ పుల్లారెడ్డి మెమోరియల్ జడ్పీ పాఠశాలకు స్థలదానం చేసి పాఠశాలకు తమ మేన అత్తమామల పేర్లు పెట్టిన అదే గ్రామానికి చెందిన డాక్టర్ అర్జున్‌రెడ్డి అదే పాఠశాలకు 4 లక్షల వ్యయంతో కళావేదికను సొంత ఖర్చులతో నిర్మించగా ఆ కళావేదికను జగదీశ్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరి లక్ష్మమ్మ, పుల్లారెడ్డి విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దాతలు అర్జున్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర విద్యా మండలి డైరెక్టర్ ఒంటెద్దు నరసింహారెడ్డి, సర్పంచ్‌లు చెన్ను శ్రీనివాసరెడ్డి, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వీ.యుగంధర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కార్మికుల అభివృద్ధికి కృషి చేయాలి

సూర్యాపేటకలెక్టరేట్ : మత్స్య కార్మికుల అభివృద్ధికి కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్ తెలిపారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా మత్స్య కార్మిక సహకార సంఘం సొసైటీ చైర్మెన్‌గా ఎన్నికైన మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు బైరబోయిన శ్రీనివాసును 19 వ వార్డు ప్రజలతోపాటు మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి జగదీశ్‌రెడ్డి వీరు చేస్తున్న సేవలను గుర్తించి మత్స్య కార్మిక సహకార సంఘం చైర్మెన్‌గా నియమించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్17వ వార్డు అధ్యక్షులు కుంచంరాజు, కొదుమగుండ్ల నరేష్, శివరాత్రి శ్రీను,సుంకర సైదులు, రేణుబాబు, సైదులు, శ్రీను, నగేష్,వర్మ లింగయ్య, రమేష్, సాయి,మల్లయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగు ఆవశ్యకత, సాగు మెళకువలు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు కోసం అధికారులు విస్తృతంగా కృషి చేస్తున్నారు.అందులో భాగంగా జిల్లాలో (2022-23) 1428.23 ఎకరాల విస్తీర్ణం లో 59.99 లక్షల రాయితీతో ఆయిల్‌ఫామ్ విస్తరణ పథకాన్ని అమలు చేయగా 285 మంది రైతులు లబ్ధి పొందారు.

ఆయిల్ ఫామ్ సాగుతో లాభాలు

మన దేశంలో ఆయిల్‌ఫామ్‌పంట విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచడం తద్వారా విదేశాల నుండి ఫామాయిల్ దిగుమతులను తగ్గించడం, రైతులకు సుస్థిర ఆదాయాన్ని కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.100శాతం డ్రిప్ అనుసంధానంతో ఆయిల్‌ఫామ్ సాగు విస్తరణ అమలుచేయబడుతున్నది.ఈ పథకం కింద రైతులకు ఎకరానికి రూ.50,918 రాయితీని మొక్కలకు, డ్రిప్, ఎరువులకు, అంతర పంటల కోసం (4సం..లలో) ఇవ్వబడుతుంది.పామ్ ఆయిల్ ను మన దేశంలో అధికంగా బేకరీ ఉత్పత్తుల తయారీకి, గృహ అవసరాలకు వినియోగిస్తున్నారు. దీని ద్వారా వచ్చే ఉప ఉ త్పత్తులకు ఉపయోగాలు ఉన్నాయి. బయో డీజిల్ మాల్చింగ్ కు ఉపయోగపడతాయి పర్యావరణానికి మేలు కలిగించేవి వరికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫామ్ సాగు చేయవచ్చు ఒక ఎకరా వరి సాగుకు అవసరమైన నీటితో నాలుగు ఎకరాల ఫామ్ ఆయిల్ పంటను సాగు చేయవచ్చు ఫామాయిల్ తోటలలో అంతర పంటల సాగుతూ ఎకరానికి రూ.30వేలు నుండి రూ.40వేలు వరకు అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. రైతులు పండించిన పంట పామాయిల్ కంపెనీల ద్వారా కొనుగోలు ప్రతినెల లాభదాయకమైన ఆదాయం పొందవచ్చు. ప్రతి ఎకరానికి 10 నుండి 12 టన్నుల గెలలతో 25 నుండి 30 సంవత్సరాల వరకు సంవత్సరానికి రూ. 1,20,000 నుండి రూ 1,50,000 వరకు రైతులు ఆదాయాన్ని పొందవచ్చు.

అనుకూల నేలలు



జిల్లాలోని అన్ని రకాల నేలలో అనుకూలంగా ఆయిల్‌ఫామ్ సాగు చేయొచ్చు.నీరు నిలువని లోతైన ఒండ్రునేలలు అధిక సేంద్రీయ పదార్థం కలిగి నీరు తేలికగా ఇంకిపోయే గుణం కలిగి ఉన్న నేలలు అనుకూలం ఆయిల్ ఫామ్ ఎక్కువ దిగుబడి ఇచ్చుటకు సమృద్ధిగా సాగునీరు అవసరం.వేసవికాలంలో పుష్కలంగా నీరందించే బోరుబావుల కింద సాగు చేయడం మేలు ఒక ఎకరా వరి సాగుకు అవసరమైన నీటితో మూడు నుండి నాలుగు ఎకరాల ఆయిల్‌ఫామ్ సాగు చేయవచ్చు.

8,700 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం

హార్టికల్చర్ జిల్లా అధికారి అనురాధ



2023-24 గాను 8700 ఎకరాల విస్తీర్ణం లక్ష్యం గా ఉండగా, అందుకు గాను జిల్లాలో ఉన్న పాలడుగు ఆయిల్‌ఫామ్ నర్సరీలో కావాల్సిన మొక్కలు అందుబాటులో ఉన్నాయి. ఆయిల్‌ఫామ్ సాగు తో పాటు రైతులు ముఖ్యంగా వివిధ రకాల కూరగాయలు పండిస్తే అధిక లాభాలు పొందవచ్చు.

కాంగ్రెస్‌కి మద్దతు ఇస్తే ఉచిత విద్యుత్తు రద్దే

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

కాంగ్రెస్‌కి మద్దతు ఇస్తే ఉచిత విద్యుత్తు రద్దే అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతన్నలకు మూడు గంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్ విధానంపైన ప్రతి గ్రామంలో చర్చ జరగాలన్నారు. ఈ అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఈనెల17 నుంచి27 వరకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రైతువేదికలల్లో రైతుల సమావేశాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమాలలో జిల్లా, మండల, గ్రామ, రైతు బంధు అధ్యక్షులు, సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ వంగల ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ కేతవత్ బాలు, మారుపాకుల సురేష్‌గౌడ్, పసునూరి యుగేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, రమావత్ దాస్రు నాయక్, లోకసాని తిరపతయ్య, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రాజినేని వెంకటేశ్వర్‌రావు, వెల్లుగురి వల్లపురెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, పీఏసీఎస్ చైర్మెన్లు పల్లా ప్రవీణ్‌రెడ్డి, ముక్కమల్ల బాలయ్య, రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానలను సద్వినియోగం చేసుకోవాలి

పట్టణాల్లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. ఆదివారం దేవరకొండ మున్సిపాలిటీలో 4వ వార్డు సంతోష్ మాత కాలనీలో రూ.13లక్షలతో నిర్మించిన బస్తి దవాఖానను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల వైద్యానికి తెలంగాణ ప్రభుత్వ ఏటా వంద కోట్లు ఖర్చు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, పీఏసీఎస్ చైర్మెన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ మహమ్మద్ రైస్, డిప్యూటీ డీఎంహెచ్వో కృష్ణకుమారి, కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు, కౌన్సిలర్లు పొన్నబోయిన భూదేవిసైదులు, ముడవత్ జయప్రకాష్ నారాయణ, గాజుల మురళి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం తప్పనిసరి

నవతెలంగాణ-తుంగతుర్తి

భూభాగంలో 33 శాతం అడవులు ఉంటేనే వాతావరణ సమతుల్యం సాధ్యమవుతుందని, పెరుగుతున్న జనాభా, అవసరాల నేపథ్యంలో మొక్కల పెంపకం తప్పనిసరి అని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేశ్‌అన్నారు.ఆదివారం మండల పరిధిలోని మానాపురం గ్రామంలో హరితహారంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభాగంలో 33 శాతం పచ్చదనం ఉండాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురిసేందుకు అడవులను రక్షించి,చెట్లను పెంచి పచ్చదనాన్ని కాపాడడమే లక్ష్యంగా హరితహారం కార్యక్రమం చేపడుతుందన్నారు.ఈ క్రమంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీలను ఏర్పాటు చేసి ఉచితంగా మొక్కల్ని పంపిణీ చేస్తామన్నారు.బడులు, గుడుల్లో,ఖాళీ ప్రదేశాలలో మొక్కలను నాటాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యులు గంట భిక్షపతి,వేముల శ్రవణ్,మాగి శంకర్,సుధాకర్, పల్స నిర్మల,నెమ్మాది స్రవంతి,సిరిపంగి రాధ, ప్రియదర్శిని,ఇందిర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ స్థలం కేటాయించడం తగదు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పురపాలక అవసరాల కోసం మండలపరిధిలోని జలాల్‌పూర్ గ్రామపంచాయతీ భూమిని స్వాధీనం చేసుకోవడం తగదని గ్రామసర్పంచ్ పర్న రజిత మల్లారెడ్డి అన్నారు.భూధాన్ పోచంపల్లి జలాల్‌పూర్ గ్రామంలో ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడారు.గ్రామంలోని సర్వేనెంబర్ 80లో గల భూమిని గ్రామ రైతుల ఎన్నోఏండ్లుగా కబ్జాలో ఉండి సేద్యం చేసుకుంటూ ఉన్నారని తెలిపారు. రైతులను ఇబ్బందులు గురి చేయొద్దని ఉద్దేశంతోనే గ్రామంలోని వెంచర్లలో ఉన్న 10 శాతం భూమిని గ్రామ అవసరాల కోసం వాడుకుంటున్నామన్నారు.అందులో కస్తూరిబా పాఠశాల, రైతు వేదికలను నిర్మాణం చేసి వినియోగించామని తెలిపారు. పురపాలక అవసరాల కోసం జలాల్పురం గ్రామ పరిధిలో ఉన్న 80 నెంబర్ సర్వేలో ఉన్న భూమిని పుర పాలక అవసరాల కోసం వినియోగించుకుంటామని కేటాయిస్తామనడం సబబు కాదన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైరుబాలరాజు, కొయ్యడ శ్రీను, గుండ్ల భాస్కర్, పాలకుర్ల కుమార్, భరత్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు ఘనసన్మానం

ఆలేరుటౌన్ : ఆలేరు వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గంలో డైరెక్టర్లుగా పత్తి వెంకటేష్,కుండే సంపత్ లకు ఆలేరు పట్టణంలో ఆదివారం బీరప్పగుడి ఆవరణలో, ఆలేరు కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు ఎగ్గిడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా గొర్ల పెంపకందారుల డైరెక్టర్ జల్లి నర్సింహులు, కురుమ సంఘం మాజీ అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం,కురుమ సంఘం ఆలేరు మండల అధ్యక్షులు జూకంటి ఉప్పలయ్య, సంఘం నాయకులు చిమ్మి అబ్బసాయిలు, ఎగ్గిడి శ్రీను,బండ శ్రీను, చిమ్మి శివమల్లు, నందఐలయ్య, ఎగ్గిడి ఆంజనేయులు, వస్పరిరవికుమార్, చిన్నం యాదగిరి, కంతుల మల్లేష్,నంద గంగేష్, ఎమ్మే భాస్కర్,బోడపట్ల శ్రీశైలం, చిమ్మి వెంకటేష్, పేరబోయిన శేఖర్‌యాదవ్,బోడపట్ల రాజశేఖర్, బోడ మహేష్,మండల రామ్మూర్తి, కంతుల శంకర్, బాల్దే హరి, బండ్రు బీరుమల్లు, బండ్రు బీరప్ప,వస్పరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'హత్యాయత్నానికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి'

నాగారం : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కన్నెబోయిన వెంటబిక్షంపై హత్యాయత్నానికి పాల్పడిన దుండగులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని రహదారిబంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 21 నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కన్నెబోయిన వెంటబిక్షంపై ఏనుగుల గోవర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, వరప్రసాద్, ఉపేందర్, రాజు, ఎల్లయ్యలు హత్యయత్నానికి పాల్పడటంతో 307 సెక్షన్ కింద వారిపై కేసు నమోదైందని తెలిపారు. హత్యాయత్నం కేసు నమోదు అయిన వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయవలసిన బాధ్యత పోలీసులపై ఉందని తెలిపారు. వారం రోజుల్లో హత్యయత్నానికి పాల్పడిన దుండగులను పోలీసులు అరెస్టు చేయకుంటే పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, కన్నెబోయిన వెంకటబిక్షం, జాజుల వీరయ్య, మంగదుడ్ల మల్లయ్య, దశరథ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.